


వివరాలు లోపలి పేజీల్లో...

# ముగిసిన నామినేషన్ల పర్వం

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 11, నవంబర్ 2023 — 16 పేజీలు

2 లో..



## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు..

# భారీ షాక్

- కాంగ్రెస్‌కు కోలుకోని దెబ్బ
- మాజీ మంత్రి సంభానితో సహా రాజీనామా
- ఫలించిన వద్దిరాజు రవిచంద్ర వ్యూహం
- సీఎం సమక్షంలో కండువాలు కప్పుకున్న నేతలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 10:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ లో కీలక పదవులు అనుభవించి ముగ్గురు సీఎంల హయాంలో మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి పీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్‌తో సహా కాంగ్రెస్ ముఖ్యనేతలు రాజీనామా చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కొత్తగూడెం, సత్తుపల్లి, వైరా, ఇల్లందు నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు టికెట్లు ఆశించి భంగపడ్డ వారందరూ రాజీనామా చేయడంతో కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది కొత్తగూడెం నుండి ఎడవల్లి కృష్ణ, సత్తుపల్లి సంభాని చంద్రశేఖర్, కోటూరి మానవతారాయ్, ఇల్లందు నుండి డాక్టర్ రామచంద్రనాయక్, మడత వెంకటగౌడ్, కాంగ్రెస్ పార్టీనుంచి టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు

# నేను డాలర్ లాంటివాడిని

- పువ్వాడ రద్దైన 2వేల నోట్ లాంటి వాడు
- ఈ జిల్లాల్లో ఎక్కడ నుండైనా పోటీ చేసి గెలిచే సత్తా నాకుంది
- గిరిజనుల గుట్టలు, కొండలను మాయం చేసిన ఘనత పువ్వాడది
- కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల



**ప్రభాతవార్త, ఖమ్మం, నవంబర్ 10:** మంత్రి పువ్వాడ అజయ్‌పై ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఫైర్ అయ్యారు. తాను డాలర్ లాంటి వాడినని... పువ్వాడ రద్దైన 2వేల నోట్ లాంటి వాడని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు.ఖమ్మంలో మంత్రి పువ్వాడ డాక్టర్ల భూములను కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. రఘునాథపాలెంలో గిరిజనుల గుట్టలు, కొండలను మాయం చేశారని ఆయన మండిపడ్డారు. ఖమ్మంలో గెలిచేది తానేనని తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారత దేశాన్ని అత్యున్నత స్థానంలో వుంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ,తెలంగాణ ఇచ్చిన 2వ పేజీలో...



## రిఫైనరి సాధనకు రైతాంగం

# సమాయత్తం

- క్రూడ్ పామాయిలున్న చోటే యూనిట్ పెట్టాలి
- దమ్మపేట సభలో సిఎంకి వినతులు
- కాంగ్రెస్ తరపున జారె హామీ

**అశ్వారావుపేట-ప్రభాతవార్త** పామాయిల్ వంటనూనె రిఫైనరి వ్యవహారం అనూహ్య మలుపులు తిరుగుతున్నది. పాతికేళ్ళ నుంచీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందునా అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లో ఆయిల్‌పాం ఉత్పత్తులకు పుట్టిల్లుగా ఉంటే., సిద్దిపేటని ఎంపిక చేయడం పట్ల రైతాంగం నొసలు చిట్లిస్తున్నది. దీన్ని ఇంతకుముందు సంచికలోనే ప్రస్తావించడం జరిగింది. కాగా కొద్దిరోజుల్లో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న దశలో స్థానిక రైతాంగం సర్కార్‌మీద ఒత్తిడి పెంచే ప్రయత్నాలు ముమ్మరం

2వ పేజీలో...

# ఎర్ర సైన్యం.. గులాబీ వశం



2వ పేజీలో...

- కమ్యూనిస్టు సింహం....
- కారుపార్టీకి పయనం..
- రావులపల్లి చేరిక...
- రాజకీయాల్లో కాక.?
- కెటిఆర్ సమక్షంలో గులాబీ కండువా
- భద్రాద్రి బిఆర్ఎస్‌కు కొండంత భరోసా
- రాంప్రసాద్ కోసం ఖమ్మం కేంద్రంగా మంత్రాంగం
- నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన ప్రభావం

భద్రాద్రి కమ్యూనిస్టుపార్టీలో 'కారు' కలకలం...నియోజకవర్గంలో సిపిఐకి అత్యంతకీలకమైన నాయకుడు గులాబీగూటికి చేరుతున్నట్లుగా దాదాపు ఖరారైన నేపథ్యంలో భద్రాద్రి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. గత ఎన్నికల్లో పొత్తు ధర్మంలో భాగంగా కాంగ్రెస్ గెలుపులో కీలకంగా వ్యవహరించిన భద్రాద్రి సిపిఐ అగ్రనేత కారుతో పయనించే దిశగా వేస్తున్న అడుగులు ఓ వైపు కమ్యూనిస్టు పార్టీకి మరో వైపు కాంగ్రెస్‌కు తీరని నష్టమనే చెప్పాలి.

భద్రాద్రి కొత్తగూడెం క్రైంబ్యూరో/ప్రభాతవార్త:

## తాటిపూడిలో..

# దారుణం

## ఆస్తి వివాదంలో కన్న కూతురినే హత్య చేసిన తండ్రి

- అల్లుడిపై సైతం దాడి
- పరిస్థితి విషమం

2వ పేజీలో...

**వైరా,నవంబర్10,ప్రభాతవార్త:** వైరా మండలంలోని తాటిపూడి గ్రామంలో భూ ఆస్తి వివాదాల్లో తన కుమార్తెతో పాటు అల్లుడిపై ఓ తండ్రి విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడు. కూతురు, అల్లుడిపై ఆ తండ్రి గొడ్డలి కత్తితో



# రిఫైనరి సాధనకు రైతాంగం సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

చేసింది. ఈనెల 13న ముఖ్యమంత్రి కెసిఆర్ దమ్మపేటలో జరుగనున్న ఎన్నికల సభలో పాల్గొంటున్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని కొన్ని రైతు సంఘాలు విషయాన్ని నేరుగా ఆయన దృష్టికి తీసుకువెళ్ళాలనుకుంటున్నారు. సాలీనా 2.5లక్షల టన్నులకు పైగా ముడి పామాయిల్ గానుగ ఆడుతున్న స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లకు దూరంగా ఎక్కడో సిద్దిపేటలో "ఎడిబులాయిల్ రిఫైనరి" పెట్టడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయని, దీంతోపాటే ఇక్కడి నిరుద్యోగ యువత కూడా ఉపాధిని కోల్పోతుందని సిఎం కి ఇవ్వనున్న విజ్ఞాపనలో చెప్పబోతున్నారు. ఐతే టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఎండి-చైర్మెన్ లు దీనికి సంబంధించి ఇస్తున్న వివరణల్లోని అసమానతలను కూడా వివరిస్తామంటున్నారు. సిద్దిపేట అనేది రాష్ట్రం మొత్తానికి సెంటర్ పాయింట్ అయినందున.,మార్కెటింగ్‌కి సులువుగా ఉంటుందంటూ ఫెడరేషన్ అధిపతులు చెబుతున్నారని, ఇది సహేతుకంగా లేదని రైతాంగం అసహనం వ్యక్తం చేస్తున్నది. ఒకవేళ ఇదే నిజమైతే రీఫైన్ కాబడిన వంటనూనెని తిరిగి శంకర్‌పల్లి (లేదా రాజేంద్రనగర్) ప్యాకింగ్ యూనిట్‌కి తేవాలి కదా ? మరి ఇదీ ఖర్చే అనేది ఆలోచించాలని నిలదీస్తున్నారు. అంతే కాదు.,చైర్మెన్ కృష్ణారెడ్డి మరో వాదన ముందుకు తెచ్చారు. " సిద్దిపేట లో పెట్టబోతున్న రిఫైనరి కి సంబంధించి..,అది అక్కడ పండే పంటకోసమే" అన్నారు. దీన్నికూడా ఇక్కడి రైతులు ఖండిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పుడో మరో ఐదేళ్ళ తరువాత వచ్చే పంటకోసం ఇప్పుడు నూనెశుద్ధి కర్మాగారం పెట్టడమనేది "మరో మేడిగడ్డ" అంటూ ఎద్దేవా చేస్తున్నారు. అశ్వారావుపేట-దమ్మపేటల్లో కావలిసినంత ముడి పామాయిల్ ఉత్పత్తులుండగా, ఈ ప్రాంతాన్ని వదిలేసి ఎక్కడో ఫీజిబిలిటీ లేని చోట పెట్టడం సరికాదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఇక్కడ సంతృప్తికరమైన దిగుబడులు ఉన్నాయి కాబట్టి, ప్రస్తుతానికి ఈ ప్రాంతంలో రిఫైనరి ఇచ్చేసి, భవిష్యత్తుల్లో సిద్దిపేటకు (అక్కడ ఉత్పత్తి పెరిగిన రోజున) ఇచ్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ సందర్భంగా సీనియర్ రైతు ప్రముఖులు గతంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేస్తున్నారు. నిజానికి 2007లో జలగం. వెంకటరావు కృషిమేరకు అశ్వారావుపేటలో పామాయిల్ ప్యాక్టరీ (పబ్లిక్‌రంగ సంస్థ యాజమాన్యంలో) స్థాపన జరిగింది. 2015 నాటికి ఈ యూనిట్ సామర్థ్యం చాలలేదు. అప్పుడు నాటి ఫెడరేషన్ ఏం చేసిందంటే.,ప్రస్తుత నారంవారిగూడెం డివిజినల్ కార్యాలయం ఎదురుగా ఉన్న "బిబ్లాక్" లో రెండవ యూనిట్ విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేశారు. కానీ ఈ ప్రతిపాదన వెనక్కి వెళ్ళింది. దమ్మపేట-సత్తుపల్లి పరిసర మండలాల్లో కూడా ఆనాటికే పామాయిల్ తోటలు విరివిగా విస్తరించాయి. దీంతో అక్కడి ఉత్పత్తులను మళ్ళీ అశ్వారావుపేటకే రవాణా చేయడం వ్యయంతో కూడుకున్నదని, అందువల్ల అందరికీ అందుబాటులో ఉండే విధంగా దమ్మపేట మండలంలోని అప్పారావుపేట ని ఎంపిక చేశారు. ముందు అశ్వారావుపేట "బిబ్లాక్" జీఓ ని మార్చి మరీ ఈ పని చేయడం గమనార్హం. ఇలాంటి మార్పువల్ల ఏటా రూ.2కోట్ల ఎఫ్‌ఎఫ్‌బి రవాణా ఖర్చుని ఆదాచేశామని కూడా ఫెడరేషన్ చెప్పుకున్నది. మరి ఇక్కడికిక్కడే ఇంత ఆదా ఉంటే.,ఇక్కడి క్రూడాయిల్‌ని ఎక్కడో సుదూర ప్రాంతానికి తీసుకువెళ్ళి శుద్ధి చేయడం ఏమిటని, అప్పారావుపేట విషయంలో మార్చుకున్న నిర్ణయాన్ని సిద్దిపేట అంశంలో ఎందుకు పట్టుబడుతున్నారని కూడా రైతు సంఘాలు నిలదీస్తున్నాయి. ఎక్కడిదక్కడే స్థాపించుకుంటే అన్ని ప్రాంతాలవారికీ ఉపాధి ఉంటుంది కదా అనేది వీరి వాదన.

### అధికారమిస్తే రిఫైనరి సాధిస్తాం : జారె ఆదినారాయణ

ఇదిలా ఉండగా.,అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అబ్యర్ధి జారె.ఆదినారాయణ దీనిపై శుక్రవారం స్పష్టమైన ప్రకటన చేశారు. ఇక్కడ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.,సిద్దిపేట లో ఈ యూనిట్‌ని ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాకున్నప్పటికీ.,ప్రస్తుతమైతే ఇక్కడ సిపిఓ ఉత్పత్తులు మెండుగా ఉన్నందున తక్షణం రిఫైనరీని ఇక్కడే పెట్టాలని డిమాండ్ చేశారు. తమకు అధికారం ఇస్తే సాధిస్తామని కూడా హామీ ఇచ్చారు.

# ఎర్ర సైన్యం... గులాబీ వశం

(మొదటి పేజీ తరువాయి..)



కారుతో జతకట్టే దిశగా కమ్యూనిస్టుపార్టీకి చెందిన కొందరు కీలకనేతలు తీసుకుంటున్న నిర్ణయాలు భద్రాచలం నియోజకవర్గంలోని రాజకీయముఖచిత్రాన్ని మార్చేలా కనిఎ స్తున్నాయి. భద్రాద్రిలో ఈసారి ఎలాగైనాపాగా వేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ అనేక కీలకమైన ఎత్తుగడలు వేస్తోంది.అందులో భాగంగానే నియోజకవర్గంలో బలమైన నేతల చేరికలపైనే ప్రధానంగా దృష్టిసారించింది. మండలాలవారీగా వివిదపార్టీలకు చెందిన కీలకనేతలను పార్టీలో చేర్చుకోవడంద్వారా ప్రత్య ర్థులపై పై'చేయి' సాధించే దిశగా వేస్తున్న అడుగులు పార్టీలో నూతనోత్సాహాన్ని నింపుతున్నాయి. జనబలంఉన్న నాయకుల చేరికలే లక్ష్యంగా గులాబీదళం చేస్తున్న ప్రయ త్నాల పార్టీ బలాన్ని పెంపొందించడమే కాకుండా విజయంపై ఆపార్టీలో నమ్మకాన్ని పెంచుతున్నాయనే చెప్పొచ్చు.

### కారెక్కనున్న కమ్యూనిస్టు సింహం

భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీకి కొండంత అండగా,ప్రత్యర్ధిపార్టీలకు ధీటుగా బలమైన రాజకీయాలు చేస్తూ కమ్యూనిస్టు సింహంగా పేరున్న సిపిఐపార్టీకి చెందిన అగ్రనేత రావులపల్లిరాంప్రసాద్ గులాబీగూటికి చేరేదిశగా వేస్తున్న అడుగులు రాజకీయంగా చర్చకుదారి తీస్తున్నాయి. కమ్యూనిస్టునేతగా పేదలు,అమాయక ఆదివాసీల పక్షాన వారికి అండగా నిలిచే ప్రయత్నంలో మొండిగా రాజకీయాలు చేస్తూ నియోజకవర్గంలోనే సామాన్యులకు బరోసాగా నిలిచిన రావులపల్లి తీసుకున్న ఈ కీలకమైన నిర్ణయం బిఆర్ఎస్‌కు బలాన్ని చేకూర్చగా సిపిఐకి మాత్రం తీరని నష్టమనే చెప్పాలి.గత ఎన్నికల్లో పొత్తుదర్మంలో భాగంగా కాంగ్రెస్ గెలుపులో తనవంతు కృషి చేసిన రాంప్రసాద్ ఈ నిర్ణయంతీసుకోవడం వెనక రాజకీయకుట్రదారుల 'హస్తం' ఉందనే ప్రచారం జరుగుతోంది.ఈ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య పొత్తు ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపద్యంలోనే రావులపల్లి సిపిఐని వీడేందుకు తీసుకున్న నిర్ణయం వెనక రాజకీయపరమైన కుట్రకోణం ఉందనేది చర్చనీయాంశగా మారింది.

### కాంగ్రెస్‌తో కలవలేకనే..

గత ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం పనిచేసిన రావులపల్లి ఈసారి ఎన్నికల్లో ఆపార్టీతో ఇమడలేని పరిస్దితుల్లోనే సిపిఐని వీడుతున్నారనేది ఆయన అభిమానుల అభిప్రాయం.గతంలో కాంగ్రెస్ గెలుపులో తనవంతు పాత్రపోషించిన రాంప్రసాద్‌కు వ్యతిరేకంగా హస్తంపార్టీలోని కొందరు ఆయన రాజకీయ ప్రస్థానానికిఅడ్డుతగిలేలా'ఉత్తర' ప్రగల్బాలతో బెదిరించే ప్రయత్నాలు చేయడంవల్లే రావులపల్లి ఆసారి పొత్తు ధర్మంపేరుతో కాంగ్రెస్‌తో కలిసిపనిచేసే మనసురాక సిపిఐకి దూరంఅవుతున్నారనేది ఒక వాదన.

### బిఆర్ఎస్ పట్టుకూడా..

రావులపల్లి చుట్టూ నెలకొన్న రాజకీయపరిణమాల నేపథ్యంలో ఆయన్ని బిఆర్ఎస్‌లోకి రావాల్సిందిగా ఎప్పటినుండో గులాబీశ్రేణులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి,ఖమ్మంజిల్లాకు చెందిన మంత్రికి ఆయన బంధువుకావడంతో ఆదిశగా కూడా కారుపార్టీ కసరత్తులు చేసింది.ఈ క్రమంలోనే ఓపార్టీ చేసిన కుట్రపూరితమైన మోసాన్ని సహించలేక,తగ్గే మనస్థత్వమేలేని రావులపల్లి కారుతో పయనించాలనే నిర్ణంతీసుకున్నారని తెలుస్తోంది.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సమక్షంలో సిపిఐపార్టీకి చెందిన మరికొందరు కీలకనేతలతో కలిసి ఆయన గులాబీకండు వాకప్పుకునే అవకాశాలు ఉన్నాయి. సిపిఐ పార్టీకి చెందిన కీలకనేత కారుతో కలిస్తే నియోజక వర్గంలో రాజకీయంగా పెనుమార్పులు చోటుచే సుకుంటాయి. వెంకటాపురం, వాజేడు చర్ల,దుమ్మగూడెం మండలాలతోపాటు భద్రా చలం పట్టణంలో సైతం ఆయన అనుచరులు అభిమానులు ఆదివాసీలు ఆయనకు మద్దతుగా నిలిచే అవకాశాలు ఉన్న నేపద్యంలో బిఆర్ఎస్‌కు నియోజక వర్గంలో అదనపు బలంచేకూరినట్లుగా రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. వారందరికీ పోటీచేసే అవకాశం లేకపోవడం కాంగ్రెస్ అధిష్టానం చిన్నచూపు చూడటంతో సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సంభాని నాయకత్వంలో కాంగ్రెస్‌ను వీడారు. రాజ్యసభ సభ్యులు కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాల ఇన్‌చార్జ్ వద్దిరాజు రవిచంద్ర కాంగ్రెస్ వీడిన వారందరితో సమాలోచనలు జరిపారు. తొలుత ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వద్దకు వారందరినీ రవిచంద్ర తీసుకువెళ్లారు. కేవలం నలబైఎనిమిది గంటల వ్యవధిలో కాంగ్రెస్ నేతలతో జరిపిన చర్చలు ఫలించిన అనంతరం రాత్రికి రాత్రే వారందరినీ వెంట పెట్టుకొని కేసీఆర్ ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రానికి చేరుకొన్నారు. శుక్రవారం ఎంపీ రవిచంద్ర దగ్గరుండి కాంగ్రెస్ నేతలందరినీ కేసీఆర్ సమక్షంలో పరిచయం చేసి గులాబి కండువాలు వేశారు. మాజీ మంత్రి సంభానితో సహా చేరినవారందరినీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగతిభవన్‌కు పిలిపించుకొని పార్టీలో చేరినవారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వీరి చేరికకు తాము చేసిన సమిష్టి కృషి ఫలించిందని రవిచంద్ర తెలిపారు. పార్టీలో చేరిన ప్రముఖులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థులు సండ్ర వెంకటవీరయ్య, బానోతు హరిప్రియ, వనమా వెంకటేశ్వరరావులు అభినందించారు.

# నేను డాలర్ లాంటి వాడిని

(మొదటి పేజీ తరువాయి..)

సోనియమ్మను మోసం చేసిన చరిత్ర కేసీఅర్ దని,నలబై సంవత్సరాల రాజకీయ జీవితంలో తాను ఎవరిని బెదిరించింది లేదని, కానీ ఈనాడు ఖమ్మంలో అడుగడుగునా బెదిరింపులు,భూ కబ్జాలు,చివరికి గంజాయి మాఫియాను కూడా తయారు చేసిన నీచమైన రాజకీయాలకు తెగబడ్డారని, డాక్టర్ల భూములను నుండి మొదలు సామాన్యులు భూములను,ఆఖరికి శ్మశానాలను కూడా వదిలి పెట్టకుండా కబ్జాలు చేసిన దుర్మార్గులను ఖమ్మం పట్టణం మీదకు వదిలి సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నారని అన్నారు, నిన్న అయనేదో ప్రగల్బాలు పలుకుతున్నాడు పాలేరు లో చెల్లని రూపాయి ఖమ్మంలో చెల్లుతుందా అని..నువ్వు చెల్లని రెండువేల రూపాయల నోట్ లాంటోడివని, నేను డాలర్ లాంటోన్ని ఏ దేశం పోయినా చెల్లుతుందని,ఈ జిల్లాల్లో ఎక్కడ నుండైనా పోటీ చేసి గెలిచే సత్తా నాకుందని,నువ్వు మాత్రం ఖమ్మం దాటితే ఎవడివో ఎవరికి తెలియదని యెద్దేవా చేశారు,తానెక్కడ ఆయన లాగా కుల సంఘాల్లో,మత సంఘాల్లో వేలుపేట్టి వారిని విడగొట్టి పాలించిన చరిత్ర నాకు లేదని అన్నారు అంతే కాకుండా తాను ఎక్కడ పోటీ చేసి గెలిచిన ఖమ్మం నగరాన్ని మరిచి పోలేదని ఖమ్మం నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనీపేస్టో లోని అరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి పేద,బడుగు,బలహీన వర్గాలకు అండగా వుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,9,10 డివిజన్ల కార్పొరేటర్లు చావా నారాయణ రావు,జాన్ భీ నాగులుమీరా, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# తాటిపూడిలో దారుణం

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి గ్రామంలో శుక్రవారం ఈ దారుణం ఘటన చోటు చేసుకుంది. వైరా మండలం తాటిపూడి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పిట్టల రాములు తన కూతురు, అల్లుడిపై గొడ్డలి కత్తితో నరికి హత్య యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో పరిసబోయిన ఉషశ్రీ అక్కడికక్కడే మృతి చెందింది. అల్లుడు కృష్ణ పరిస్థితి విషమించడంతో ఆంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి రెహమాన్, సిఐ సాగర్, ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. తాటిపూడి గ్రామానికి చెందిన పిట్టల రాముడికి కుమార్తె ఉషశ్రీకి ఆస్తులు విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వివాదం నెలకొంది. ఉషశ్రీ తాత మన్యం వెంకయ్యకు సంబంధించిన ఆస్తిని మనువరాలు ఉషశ్రీ పేరుతో రిజిస్టర్ చేయడంతో వివాదం ఏర్పడింది. గత వివాదంపై కొన్ని సంవత్సరాలుగా కోర్టు చుట్టూ ఇరు వర్గాలు తిరిగిన పరిష్కారం కాలేదు. శుక్రవారం ఉదయం ఉషశ్రీ ఇంటి వద్ద వాగ్వాదం జరిగింది. వివాదం తీవ్రం కావడంతో తండ్రి పిట్టల రాములుతో పాటు అతని కుమారులు నరేష్, వెంకటేష్ గొడ్డలి కత్తి తీసుకొని ఉషశ్రీ, అల్లుడు కృష్ణపై దాడి చేశారు. ఈ సంఘటనలో కూతురు అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు తీవ్ర గాయాలై విషమించడంతో స్థానికులు ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వైరాలో చర్చనీయాంశమైంది.

# అత్యుత్తమ కేసుల్లో ఖమ్మంకు జాతీయ స్థానం

- తెలంగాణ ఫింగర్‌ప్రింట్ బ్యూరో నివేదిక - ఢిల్లీలో నిర్వహించిన కఠిన పరీక్షల్లో ఎంపిక
- వేలిముద్రల ఆధారంగా గుర్తించడంలో శిక్ష - పోలీస్ కమీషనర్ విష్ణు వారియర్

ఖమ్మం క్రైమ్, నవంబర్ 10 :

అత్యుత్తమ కేసుల్లో ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌కు జాతీయ స్థానం దక్కింది తెలంగాణ ఫింగర్‌ప్రింట్ బ్యూరో నివేదిక ఆధారంగా జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం విశేషం వేలిముద్రల ఆధారంగా పరిష్కరించిన దర్యాప్తు కేసుల్లో జిల్లాకు చెందిన కేసు నిలవడం గొప్ప ఘనతని పోలీస్ కమీషనర్ విష్ణు యస్ వారియర్ పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయ్ ఢిల్లీలో నిర్వహించిన ఫింగర్ ప్రింట్ బ్యూరోల, డైరెక్టర్‌లతో కూడిన 24వ సదస్సులో వేలిముద్ర నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జాతీయ నేరాల నమోదు సంస్థ సెంట్రల్ బ్యూరో నిర్వహించిన పరీక్షలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం ఫింగర్ ప్రింట్ బ్యూరో సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకుంది. కేసుల దర్యాప్తులో ఇలాంటి టెక్నాలజీ వాడటం వల్ల



పోలీస్ కమీషనరేట్‌కు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి ఖమ్మం రెండవ స్థానంలో నిలిచింది. అత్యుత్తమ పనితీరుతో 2020 సంవత్సరంలో నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అజయ్‌తండ గ్రామం ఫింగర్ ప్రింట్ దర్యాప్తు లో వేలిముద్రల ఆధారంగా మలుపు తిప్పింది. అప్పట్లో ఈ గ్రామంలోని దంపతులకు మత్తుమందు కలిపిన ప్రసాదం ఇచ్చి ఇంట్లోని నగదు విలువైన వస్తువులు చోరీ చేసి ప్రాణాలు తీశారు. ఈ ఘటనలో కేసు దర్యాప్తులో భాగంగా ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శాస్త్రీయంగా వ్యవహరించారు. అప్పట్లో సేకరించిన వేలిముద్రలు యోగేందర్ ను గుర్తించడంలో కీలకంగా మారాయి. దీనిద్వారా ఈ కేసులో నిందితునికి కోర్టు 7ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఢిల్లీ లో ప్రారంభమైన ఈ కఠినమైన మూడురోజుల పరీక్షల్లో 24 వేర్వేరు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫింగర్ ప్రింట్ బ్యూరోల నుండి మొత్తం 112 మంది వ్యక్తులు పరీక్షలో పాల్గొన్నారు. ఖమ్మం పోలీస్ కీర్తి ప్రతిష్టలు వేలిముద్రల సేకరణలో కీలకంగా వ్యవహరించి జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు రావడానికి కృషి చేసిన ఖమ్మం ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బి. నరేష్‌ను పోలీస్ కమీషనర్ విష్ణు వారియర్ అభినందించారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డా. మట్టా దంపతులు



సత్తుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా డా. మట్టా రాఘమయి దయానంద్ గురువారం కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం తొలిసారిగా సత్తుపల్లి పట్టణంలోని వాస్తు ప్రకారం ఈశాన్యదిశలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో డా. మట్టా రాఘమయి దంపతులు శుక్రవారం అర్చకుల మంత్రోశ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని తమ సెంటిమెంట్‌గా వ్యాపార వేత్త అయిన వందనపు సత్యనారాయణ



దంపతులు వారికి పసుపు, కుంకుమలతో స్వాగతం పలికారు అనంతరం వారికి హనుమాన్ నగర్‌లోని గడపగడపకు ప్రచారం చేస్తూ మీ ఆడబిడ్డగా నన్ను ఈనెల 30న జరిగే ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు. అలాగే మండలంలోని మండలానికి ఈశాన్య గ్రామామైన రామానగరంలో రాఘమయి దయానంద్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. హనుమాన్‌నగర్, రామానగరంలో మట్టా దంపతులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , అభిమానులు గ్రామస్థులు పూల మాలలతో స్వాగతం పలికారు. తొలిసారిగా మహిళా అ భ్యర్థిగా సత్తుపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నానని, గ్రామాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తనను గెలిపిస్తే పరిష్కరిస్తానని ప్రజలను కోరారు. రాష్టంలో నియోజకవ్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రానున్నది రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇది తథ్యమని, వచ్చినవెంటనే కాంగ్రెస్ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతామని రాఘమయి దయానంద్‌లు పేర్కొన్నారు. వారివెంట కాంగ్రెస్ ప్రబాకర్‌రావు, కొత్తూరు ప్రభాకరరావు, మొలిశెట్టి సాంబశిరావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్‌లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మందపాటి పద్మవతి జ్యోతి రవీంధ్‌రెడ్డి, ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిరలో 5కిలోల గంజాయి స్వాధీనం



మధిర,నవంబర్10ప్రభాతవార్త

మధిర పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిధిలోని ట్రాక్‌లపై శుక్రవారం అనుమానాస్పదంగా ఉన్న బండిల్‌లో ఉంచిన ఐదు కిలోల ఎండుగంజాయిని ఎక్సైజ్ శాఖ సిఐ ఎం.ప్రసాద్ నేతృత్వంలోని సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి గంజాయి కి సంబందించిన వ్యక్తులు ఎవరూ దొరకలేదని, ఈగంజాయికి సంబందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈదాడులలో ఎస్సైలు శర్వాణి,జి.చంద్రశేఖర్, పిసిలు సిహెచ్.గోపి,షేక్‌రియాజ్,షేక్‌ముస్తఫా తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ నేరెళ్ళ విశ్వనాధం మృతి

- తల్లాడలో విషాదం

తల్లాడ, నవంబర్ 10, ప్రభాతవార్త

మృదు స్వభావి, స్వాతంత్ర్య సమరయోధుడు, తల్లాడ మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ నేరెళ్ళ విశ్వనాధం (93) శుక్రవారం హైద్రాబాద్‌లో మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. 1981లో పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికై ఆనాడు ప్రభుత్వాల నుండి పంచాయితీ అభివృద్ధికి నిధులు మంజూరు కాకపోవడంతో తల్లాడలో త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండగా నివారణకు రూ. లక్ష వెచ్చించి, ట్యాంక్ నిర్మాణంలో కీలక పాత్ర పోషంచారు. మొదటి నుంచి విశ్వనాధం



మరణంతో ఆర్యవైశ్య సంఘానికి తీరని లోటుగా భావిస్తున్నారు. విశ్వనాధంకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మరణానంతరం నేత్రదానం, అవయం దానం చేస్తామని వాగ్దానం చేయడంతో శనివారం కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సందర్శనార్ధం దేహాన్ని మెడికల్ కళాశాలకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పలువురు సంతాపం...

విశ్వనాధం ఆకస్మిక మృతిపట్ల మాజీ సర్పంచ్ గుర్రం శేషగిరిరావు, నంబూరి నారాయణరావు, నంబూరి మోహన్‌రావు, వేమిశెట్టి నాగన్న, జవ్వాజి సుబ్బారావు, జవ్వాజి నరసింహారావు, వడ్డే వెంకటేశ్వర్లు, పసుమర్తి భద్రయ్య, అనంతరాములు, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, అనుమోలు సర్వేశ్వరరావు, మిట్టపల్లి నరసింహారావు, తల్లాడ మాజీ సర్పంచ్‌లు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కెఎస్‌ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, షరాబు మణికంత, దారా శ్రీనివాసరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## మందుల ప్రభాకర్ మాదిగ మృతి

కామేపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:



మద్దులపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మందుల ప్రభాకర్ మాదిగ (49) గురువారం మృతి చెందారు.అ ప్రభాకర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు.ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు కీలక భూమిక పోషించి ఎన్నో కేసులకు బలైన్నారు. రాష్ట్రంలో ఉద్యమకారుడుగా గుర్తింపు కలిగిన వ్యక్తిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగకు వెన్నుదన్నుగా నిలిచారు.కాగా కుటుంబ యజమాని మృతితో భార్య,ఇరువురు కుమార్తెలు బోరున విలపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులు కోరారు. ప్రభాకర్ మృతి పట్ల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్పీ ఎస్ నేతలు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ప్రభాకర్ మృతి తీరని లోటని పేర్కొన్నారు.

## సరిహద్దు గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ ఉమ్మడి దాడులు



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

మండలంలోని ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ



ఉమ్మడి దాడులు నిర్వహించడం జరిగింది. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింట్‌డెంట్ కరంచంద్ పర్యవేక్షణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనుమానిత ప్రదేశాల్లో అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు దాడులు చేశాయి. మండలంలోని కొత్తూరు, గుమ్మడవల్లి, గాండ్లగూడెం, అనంతారం గ్రామాల్లో మరియు ఆంధ్రాలోని కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి మండలాల్లోని లంకాలపల్లి, మేడిపల్లి, మాదారం, కమ్మరగూడెం, రాచన్నగూడెం, పూచికపాడు గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపి దాడులు చేశారు. ఈ దాడుల్లో మూడు కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా 9లీటర్‌ల నాటుసారా, 1000లీటర్‌ల బెల్లం ఊటను ద్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎక్సైజ్ సిఐ నాగయ్య, కొత్తగూడెం సిఐ నాగేశ్వరావు, జంగారెడ్డిగూడెం సిఐ శ్రీనివాస్‌లతో పాటు ఎస్ఐలు, పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కును అందించిన ఎంపిటిసి

సత్తుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన కడారి ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతనికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండటంతో ప్రభుత్వం రూ. 2 లక్షల భీమా



కింద మంజూరు చేసింది. అట్టి చెక్కును శుక్రవారం కిష్టారం ఎంపిటిసి పాలకుర్తి సునిత రాజు వారి ఇంటికి వెళ్లి మృతుడి కుమారుడు కడారి రమేష్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కొనిదెల అప్పారావు, జువ్వాది అప్పారావు, వార్డు మెంబర్ పాలకుర్తి రాణి, పాలకుర్తి రాజేష్, పాలకుర్తి నాగేశ్వరరావు, మోరంపూడి కృష్ణ, ఒడపల్లి పుల్లారావు, కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## -గులాబీ కండువా కప్పి

## ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో కృష్ణ సాగార్ గ్రామ పంచాయితీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 30కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.



సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. జాతీయ రాజకీయాల్లోకి బిఆర్ఎస్ తప్పక రాణిస్తుందని అన్నారు. భవిష్యత్తులో దేశ్‌కి నేత సీఎం కెసిఆర్ కావడం ఖాయమని అన్నారు. కార్యకర్తల సక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో సీఎంగా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపారు అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ అభివృద్ధిలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో దూసుకుపోతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని సంక్షేమ పథకాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని అన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. పక్ష నాయకులు ప్రభుత్వ పథకాలు సంక్షేమం చూసి తట్టుకోలేక పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పర్యటన ప్రచార కన్వీనర్‌గా బొలిశెట్టి రంగారావు

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు నియోజకవర్గ పర్యటన ప్రచార కన్వీనర్‌గా బీఆర్ఎస్ నాయకుడు బొలిశెట్టి రంగారావును నియమించారు. ఈ మేరకు రంగారావుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ మరియు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ తాత మధుసూదన్ నియామకపత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ .. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# హోమియోపతి వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామంలో పర్ణశాల హోమియోపతి వైద్యాధికారి డా.రాజేష్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత హోమియోపతి వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిభిరానికి వచ్చిన గ్రామస్తులకు డా.రాజేష్‌బాబు అవగాహన కల్పిస్తూ హోమియోపతి వైద్యచికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.



వివిధ రోగాల భారిన పడిన ప్రజలు హోమియోపతి మందులు వాడినట్లు అయితే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. వైద్యశిభిరానికి వచ్చిన రోగులకు వైద్యచికిత్సలు నిర్వహించి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.వో మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అరుణాచలం క్షేత్రంలో దుకాణాల నిర్వహణకు వేలంపాటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ చిన్నఅరుణాచల క్షేత్రం నందు కార్తీకమాసాన్ని పురస్కరించుకుని సంవత్సరం పాటు పూజాసామాగ్రి దుకాణాల నిర్వహణకు వేలంపాటలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి రెండు పూజా సామాగ్రి దుకాణాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నామని, వేలంపాటలో పాల్గొనే ఆసక్తి గల వారు 8247259616,9908229103 నెంబర్‌లకు ఫోన్‌లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రమే వేలంపాటలో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు చిన్న అరుణాచలక్షేత్ర నిర్వహకులను సంప్రదించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి

## -దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకుడు

## -పలు పోలింగ్ స్టేషన్‌లు పరిశీలన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకుడు ఎస్.గణేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో ఆయన పర్యటించి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల పరిధిలోని తూరుబాక, నర్సాపురం, డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి, దుమ్ముగూడెం, బైరాగులపాడు తదితర పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ .. ఈ నెల 30వ తేదీన ఓట్లు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు నీడ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలని, పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన నియమాలు పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను దుమ్ముగూడెం అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎం.డీ.వో జీ.ముత్యాలరావు, ఆరైలు ఆదినారాయణ, లక్ష్మయ్య, పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రింట్ మీడియా బ్రోచర్‌ను ఆవిష్కరించిన గౌరవ అధ్యక్షుడు తోకల మోహన్‌రావు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన బ్రోచర్‌ను ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు ఆవిష్కరించారు. బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనముగా ఎన్నుకోబడిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలను పత్రికల ద్వారా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పండగ రాములు, ప్రధాన కార్యదర్శి వెంకన్న, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఎం వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల జోషి, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు గుద్దేటి ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు వివిబి చారి, బండారు మహేష్, దుద్దుకురు మురళి పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు పట్ల ఏకాగ్రత పెంచుకోవాలి

## -ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు మెడిటేషన్ మోటివేషన్ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



విద్యార్థులు విద్య పట్ల ఏకాగ్రత పెంచుకోవాలని బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ భద్రాచలం ప్రతినిధులు భావన, శ్రీనివాస్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం మండలంలోని కే.రేగుబల్లి 1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడిటేషన్, మోటివేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులు చదువు పట్ల ఏకాగ్రత పెరుగుతుందని, పర్సనాలిటీ ఏ విధంగా విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలో విద్యార్థులకు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి విద్యపై ఏకాగ్రత పెంచుకుని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం టీ.నాగమణి, పీడీ జయ, డిప్యూటీ వార్డెన్ బీ.జానమ్మ, పీఈటీ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది: పొంగులేటి



**చింతకాని, నవంబర్ 10, ప్రభాతవార్త :**

త్వరలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. చింతకానిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పొంగులేటి మాట్లాడుతూ.... రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ సుభిక్షంగా అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న కేసీఆర్ గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని ఆయన తెలిపారు. మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పరిపూర్ణమైన అభివృద్ధి జరుగుతుందని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. మత్కేపల్లి వందనం, నాగలిగుండా, రామకృష్ణాపురం, చింతకాని, సీతంపేట, కోమట్ల గూడెం తదితర గ్రామాల్లో నుంచి వివిధ పార్టీలకు చెందిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ మహారాష్ట్ర మంత్రి అభిలాష్ మదుకర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, మడుపల్లి భాస్కర్‌గౌడ్, కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, నారపోగు వెంకటేశ్వర్లు, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, తోటకూరి ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

## మధిర సెగ్మెంట్‌లో 27సెట్ల నామినేషన్‌లు దాఖలు -13న నామినేషన్ల పరిశీలన

**మధిర,నవంబర్10ప్రభాతవార్త**

మధిర శాసనసభా నియోజకవర్గం(114 ఎస్సీ)కి సంబంధించి శుక్రవారంతో ముగిసిన నామినేషన్ల ప్రక్రియలో 27సెట్ల నామినేషన్లు అభ్యర్థుల నుండి దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఖమ్మం ఆర్డీవో గణేష్ తెలిపారు.ప్రధాన పార్టీలకు చెందిన మల్లు భట్టివిక్రమార్క(కాంగ్రెస్)4సెట్లు, లింగాలకమల్‌రాజ్(బిఆర్ఎస్) 3సెట్లు,సిపిఎం పార్టీ అభ్యర్ధి పాలడుగు భాస్కర్ 3సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా, బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్న బొమ్మెరరామ్మూర్తి 2, బిజెపి పార్టీ అభ్యర్ధి విజయ రాజు1, బిఎస్పి పార్టీకి చెందిన మందూరిశారద-1, మార్కపూడి రాందాస్,, ఇనుపనూరిరూబెన్‌ప్రదీప్, కనకపూడినాగేశ్వరరావు, కనకపూడి స్టాండీ జనాతన్,చిలకబత్తిని స్టాలిన్, మద్దెల ప్రభాకర్‌రావు, తడకమళ్ళనరసింహారాఉ,కొత్తపల్లిబాబు,జంగంరామచంద్రయ్య,,కళ్యాణంర మేష్,అంబోజిబుద్ధయ్య,దొంతమాలకిశోర్ తదితరులు ఒక్కోసెట్ నామినేషన్లను దాఖలుచేసినట్లు ఆర్వో తెలిపారు. నామినేషన్ల పరిశీలన 13న నిర్వహించనున్నట్లు, అభ్యర్థులు ఉపసంహరణకు 15వతేదీవరకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. అనంతరం బరిలో నిలిచిన అభ్యర్ధులకు సంబందించిన వివరాలను వెల్లడించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**మధిర,నవంబర్10ప్రభాతవార్త**

మధిర పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వర్తక వ్యాపార వర్గాలతో పాటు చిరువ్యాపారులకు అండగా ఉంటానని తనకు అండగా నిలిచి గెలిపించాలని కోరుతూ మధిర కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మల్లుభట్టివిక్రమార్క కోరారు. శుక్రవారం మధిర పట్టణంలో వర్తక వ్యాపార సముదాయాలకు వెళ్ళిన అయన ప్రముఖులను యాజమానులను కలిసి ఓటు వేయాలని అభ్యర్ధించారు. అంతకు ముందు పట్టణంలోని స్మిమ్మర్స్‌క్లబ్‌సభ్యులను, వాకింగ్‌క్లబ్ సభ్యులను కలిసి మధిర నియోజకవర్గం అభివృద్ధికి తాను చేసిన కృషిని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే మధిర ప్రజాప్రతినిధిగా మధిర సమగ్రాభివృద్ధికి ప్రణాళికతో చేపట్టడానికి వీలవుతుందన్నారు.

పలుకుటుంబాలు చేరిక : మధిర పట్టణ పరిధిలోని 8వ డివిజన్‌కు చెందిన పలుకుటుంబాలు కోరంపల్లిచంటి ఆధ్వర్యంలో శుక్రవారం భట్టివిక్రమార్క సమక్ష్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజల అందరిపార్టీ అన్నారు. పార్టీ గెలుపుకు కృషిచేయాలని, ప్రజాప్రతినిధిగా అన్నివేళలా తాను అండగా ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా : లింగాల



**ఎర్రుపాలెం,నవంబర్ 10, ప్రభాతవార్త :**

కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు శుక్రవారం అభ్యర్దించారు. సఖినవీడు, ములుగుమాడు, ఇనగాలి, రామన్నపాలెం గ్రామాల్లో న్నికల ప్రచారం నిర్వహించారు. భట్టి విక్రమార్క గెలుపు తన రాజకీయ లబ్ది కోసమని, నా గెలుపు మధిర ప్రజల కోసమన్నారు. కెసిఆర్ బీమా అద్భుత పథకమన్నారు. కారు గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంధం శ్రీనివాసరావు, చావా రామకృష్ణ, రంగిశెట్టి కోటేశ్వరరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, పంబి సాంబశివరావు, మొగిలి అప్పారావు, శెట్టిపల్లి మదన్‌రెడ్డి, సర్పంచ్ కొత్తపల్లి విద్యాసాగర్, బాల రాఘవరెడ్డి, సూరపునేని రామకోటయ్య, ఎర్రమల భాస్కర్‌రెడ్డి, రామిశెట్టి సుజాత, మల్లికార్జున్‌రెడ్డి, మధ/సూదన్‌రెడ్డి, కొండిపటి సాంబయ్య, మూల్పూరి శ్రీనివాసరావు, అంకశాల శ్రీనివాసరావు, సక్కుర్తి కిషోర్, గుర్రాల పుల్లారెడ్డి, పొట్ట పింజర చిట్టిబాబు, ఎస్సీ సెల్ భాస్కర్, మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, షేక్ కత్తులు,షేక్ హుస్సేన్, చిన్నం రాము, దేవరకొండ రవి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలి



**ఎర్రుపాలెం,నవంబర్ 10, ప్రభాతవార్త :**

ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో సకుర్తి సంజీవరావు, తోట సాంబశివరావు, గామాసు జోగయ్య, వృత్తి సంఘం నాయకులు నాగులవంచ వెంకట రామయ్య, దూదిగం బసబయ్య, కోటి సుబ్బారెడ్డి, దూదిగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కమల్‌రాజ్ ప్రొఫైల్



**పేరు** : లింగాలకమల్‌రాజ్
**తల్లితండ్రులు** : జ్ఞానయ్య, కరుణమ్మ
**విద్యార్హతలు** : ఎంఎ ఎకనామిక్స్
**జన్మించితేది.స్థలం** : 15/6/1971, కొష్టాల గ్రామం, తాటిపుడి శివారు, వైరా మండలం
**భార్య,పిల్లలు** : వసంతరాణి (ప్రభుత్వ టీచర్) అభ్యుదయ్(19), అభిజ్ఞ(15)
**రాజకీయ అనుభవం** : ఎస్ఎఫ్ఐ విద్యార్ధి విభాగం నాయకునిగా,అనంతరం సిపిఎంలో బాద్యతలు, 1995 వైరా ఎంపిపిగా ఎన్నిక(సిపిఎం),2005లో మధిర సిపిఎం పార్టీ బాద్యతలు చేపట్టి, అనంతరం కీలకపదవులు నిర్వహణ, :2009లో,2014లో సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్ధిగా పోటీ , 2015లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో వైసిపిలో చేరి ఎమ్మెల్సీ అభ్యర్ధిగా పోటీచేసారు. ఆతరువాత ఆయనతో పాటే 2016మేలో టిఆర్ఎస్‌లో చేరిక,2018లో బిఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీచేసి ఓటమి, ఆతరువాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాపరిషత్ చైర్మన్‌గా బాద్యతలను చేపట్టారు.
**జీవిత లక్ష్యం** : రాజకీయ నాయకునిగా ప్రజాసమస్యలపై పోరాటం ద్వారా తనకున్న అపార అనుభవంతో చట్టసభలో ప్రజాప్రతినిధిగా ప్రజాసేవ చేయడం, నియోజకవర్గ అభివృద్ధికి కృషి.






## తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశం

**ఎర్రుపాలెం,నవంబర్ 10, ప్రభాతవార్త :**

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు రాజుపాలెం ఎంపీటీసీ దోమందుల సామేలు ఆధ్వర్యంలో జమలాపురం వాసిరెడ్డి కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే దానిపై ఈ సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీకి ఏ పార్టీ సముషితమైన గౌరవం, కార్యకర్తల అవసరాలను గుర్తించి పనిచేస్తుందో వారికి మద్దతు ఇచ్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఏ పార్టీకి మద్దతు ఇచ్చేది మరొకసారి సమావేశం జరుపుకొని తెలియజేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామినేని రామారావు, గూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, గురజాల సత్యనారాయణ, అయ్యవారిగూడెం సర్పంచ్ గోసు రామారావు, బండారు అప్పారావు, వంకాయల పాటి జగన్, ఎర్రమల కిషోర్‌రెడ్డి, చాట్ల బాబురావు, వరికోటి రవి, శీలం నాగిరెడ్డి, జవ్వాజి భాస్కర్‌రావు, వేముల వెంకటేశ్వరరావు, నన్నపనేని రామారావు, వీరమాచనేని వెంకటకృష్టారావు, పిన్నబోయిన రాజా, బోర్ర అనిల్, గంగవరపు కృష్ణారావు, బోజెండ్ల శ్రీనివాసరావు, కొర్లపాటి శ్రీనివాసరావు, బొగ్గుల సత్యనారాయణరెడ్డి, వేముల శ్రీనివాసరావు, కోగంటి నాగేశ్వరరావు, పూర్ణచంద్రారెడ్డి, దేవరకొండ మోహన్‌రావు, షేక్ లాలు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టివిక్రమార్క ప్రొఫైల్



**పేరు** : మల్లు భట్టి విక్రమార్క
**తల్లితండ్రులు** : మణిమ్మ, అఖిలాండ
**పుట్టినతేది** :15.06.1961
**విద్యార్హతలు** : ఎంఎ(పొలిటికల్)
**భార్య,పిల్లలు** : మల్లునందిని, సూర్యవిక్రమాదిత్య, సహేంద్రవిక్రమాదిత్య
**రాజకీయ నేపథ్యం:** తొలి నుండి రాజకీయాలతో కాంగ్రెస్‌పార్టీతో సంబందం కలిగి ఉన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధి, రాజీవ్‌గాంధీలతో పాటు ప్రస్తుతం సోనియా,రాహూల్‌గాంధిలతో సత్సంబంధాలు కలిగిన ఉన్నారు.
**కాంగ్రెస్‌పార్టీలో పదవులు :** 1990-92వరకు పిసిసి ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా, 2000-03వరకు పిసిసి కార్యదర్శిగా.
**అలంకరించిన పదవులు** : ఆంధ్రాబ్యాంకు డైరెక్టర్‌గా 1994-2000వరకు ప్రజాప్రతినిధిగా., :2007-2009వరకు శాసనమండలి సభ్యునిగా, : 2009 ఎన్నికల్లో మధిర శాసనసభ్యునిగా ఎన్నిక వైఎస్ ప్రభుత్వంలో ఛీఫ్‌విప్‌గా, ఆతరువాత డిప్యూటిస్పీకర్‌గా పదవులు చేపట్టారు. : 2014లో కూడా రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచారు.
**ప్రస్తుతం** :టిపిసిసి వరి కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ఆయన 2018లో జరిగిన ఎన్నికలకు రాష్ట్రప్రచార కమిటి ఛైర్మన్‌గా కీలక బాద్యతలు నిర్వహించిన ఆయన మూడోసారి మధిర నుండి ప్రాతినిధ్యం వహించిన ఈయన సిఎల్పి లీడర్‌గా కీలకమైన భూమికను పోషించారు.
**జీవిత లక్ష్యం** : డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఆశయస్ఫూర్తిగా ప్రజాప్రతినిధిగా మధిర,జిల్లా సమగ్రాభివృద్దికి కృషి చేయడం

## కాంగ్రెస్ మైనార్టీ జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీగా సాబీర్ పాషా



**బోనకల్, నవంబర్ 10, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీగా రావినూతల గ్రామానికి చెందిన షేక్ సాబీర్ పాషా (జానీపాషా)ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్కకు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్‌కు, మైనార్టీ అధ్యక్షులు షేక్ జావేద్‌కు, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ సయ్యద్ ముజాహీద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని వాగ్దానం చేశారు. కాంగ్రెస్ గెలుపు కోసం అనునిత్యం కార్యక్రమాలు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు గెలుపే దిశగా పని చేసి పట్టణంలో, మండలంలో మైనార్టీ సత్తా చాటుతామని తెలిపారు.




## మెడికల్ వ్యర్థాలను బహిరంగంగా పారవేస్తున్న వారిపై జీపీ వేటు

**-రూ.10,వేల జరిమానా**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం నందు గల డంపింగ్ యార్డ్ వద్ద మెడికల్ వేస్ట్‌ను బహిరంగంగా పారవేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులు, పత్రిక ప్రచురణలపై స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది నిఘా పెంచింది. ఈ తరుణంలో శుక్రవారం మెడికల్ వ్యర్థాలను పాడవేస్తున్న వారిని పట్టుకుంది. అట్టి వారిపై రూ.10వేలు ఫైన్ కూడా వేసింది. ఇటువంటి సంఘటనలు మరలా జరగకూడదని వారిని సదరు వ్యక్తులను హెచ్చరించారు.

## భద్రాచలం ప్రాంత సమస్యలను తీర్చి, అభివృద్ధి చేసేది కాంగ్రెస్ పార్టీయే

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కోరుకుంటూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో భద్రాచల పట్టణ రామాలయ ప్రాంతంలో విస్తృతంగా ప్రచార చేయడం జరిగింది. రామాలయ ప్రాంతంలోని 136, 137, 138 బూతులలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు పొదెం మధుచంద్ర కూడా పాల్గొన్నారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చేన్న ఆరు గ్యారెంటీలను వివరించి, గోదావరి వరదల వల్ల ఇక్కడి ప్రాంతం ప్రజలు నష్టపోతున్న, పట్టింపు లేకుండా, నిమ్మకు నీఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నటువంటి ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనను గెలిపించి మన ప్రాంత సమస్యలు తీర్చుకునేందుకు ముందుకు రావాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, చెంచు సుబ్బారావు, దారా తరుణ్ మిత్ర, రాసమల్ల రాము, బలబద్రి మణికంఠ, మహిళా కాంగ్రెస్ నాయకులు బొంత రమణ, రూప దేవి, శిల్ప, చిట్టి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు

నెల్లికుదురు, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల ఉద్యోగులుగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్ళిన కళాశాల అధ్యాపకులు షేక్ సమీన, పెరుగు అనితలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి, శాలువాలతో సన్మానించి మెమోటోలను అందచేసి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్స కంట్ల అనీల్ కుమార్, అధ్యాపకులు ప్రకాష్ బాబు, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్, బాబు, యాకన్న, సతీష్, సుబాష్, స్పందన, అధ్యాపకేతర బృందం సైదా, ప్రధీప్, కెక్కర్ల లక్ష్మన్, బొనగిరి గౌరీశంకర్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# వనమా నామినేషన్‌లో పాల్గొన్న టీబీజీకేఎస్ శ్రేణులు

కొత్తగూడెం, నవంబర్ 10 - ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు నామినేషన్ సందర్భంగా ఎండీ రజాక్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వరరావు నామినేషన్ వేస్తున్న సందర్భంగా టీబీజీకేఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లడం జరిగింది. వనమా గెలుపు కోసం ఉద్యోగులు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, సెంట్రల్ కమిటీ మెంబర్లు జల్లి కిరణ్, ఎస్‌కే గౌస్, శనిగరపు కుమార్, రాజయ్య, సత్తార్, నాగరాజు, సకినాల సమ్మయ్య, సయ్యద్ సర్వర్, వెజ్జాల శ్రీనివాస్, శంకర్‌బాబు, రాజశేఖర్, కొమరయ్య, పోశం శ్రీనివాస్, భరత్, శివ రమాకాంత్, అశోక్, విజయ్, కవిరాజ్, చిన్ని, సంజీవ్ నర్సింగరావు, నల్ల శ్రీను, అన్ని కమిటీల సభ్యులు, ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, మిత్రులు పాల్గొన్నారు.

# నామినేషన్‌ల గడువు పూర్తి

**-భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం వ్యాప్తంగా 18 నామినేషన్‌లు దాఖలు**

**-వివరాలు వెల్లడించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

శుక్రవారంతో నామినేషన్‌ల దాఖలు గడువు ముగియడంతో ఇప్పటి వరకు వచ్చిన నామినేషన్‌ల వివరాలను భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 18 మంది నామినేషన్‌లను సమర్పించినట్లు తెలియజేశారు. వారిలో పాండ్ర హేమసుందర్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా దాఖలు చేసుకోగా, డా.తెల్లం వెంకట్రావు, తెల్లం సీతమ్మలు భారత రాష్ట్ర సమితి పార్టీ తరుపున దాఖలు చేసుకున్నారు. అదేవిధంగా మారం తిరుపతమ్మ ఇండిపెండెంట్ అభ్యర్థిగా దాఖలు చేయగా, రవ్వ భద్రమ్మ ధర్మ సమాజ్ పార్టీ తరుపున దాఖలు చేశారు. అదేవిధంగా కుంజా ధర్మరావు, కుంజా సంతోష్‌కుమార్ భారతీయ జనతా పార్టీ తరుపున దాఖలు చేయగా సీపీ(ఐ)యం పార్టీ తరుపున కారం పుల్లయ్య, భారత కాంగ్రెస్ పార్టీ తరుపున పొదెం వీరయ్య దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉబ్బా సీతారాములు దాఖలు చేయగా, బహుజన సమాజ్ పార్టీ నుండి ఇర్ప రవి దాఖలు చేశారు. అదేవిధంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నక్క సాయిబాబు దాఖలు చేయగా సీపీఐ(ఎం) పార్టీ నుండి కొర్సా చిలకమ్మ, విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున మడకం మిత్ర, గోండ్వానా దండకారణ్య పార్టీ తరుపున చింత అరుణ, ఆబాద్ పార్టీ తరుపున చీమల వీరభద్రం, బహుజన ముక్తి పార్టీ తరుపున బొర్రా రాజు, భారత చైతన్య యువజన పార్టీ తరుపున పూనెం ప్రదీప్‌కుమార్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మంగీలాల్ వెల్లడించారు.

# గత పాలకుల పాపం వల్లే భద్రాచలం అభివృద్ధి కుంటుపడింది

**-రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత కేసీఆర్‌దే**

**-ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం**

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం టౌన్ శాంతినగర్ కాలనీలో శుక్రవారం రైతుల అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయానికి కృషి చేయాలని రైతు కుటుంబాలను ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలన మెచ్చి రైతు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన వీరయ్య ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర వెళ్లి నిధులు అడిగి భద్రాచలం అభివృద్ధికి కృషి చేయాలనే కనీస ప్రయత్నం చేయలేదని విమర్శించారు. సానికేతరుడు కావడంతో వీరయ్యకు భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై అవగాహన లేదని, స్థానికుడు భద్రాచలం సమస్యలన్నిటిపై అవగాహన ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావుని గెలిపిస్తే భద్రాచలం నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులే అధికారంలో ఉన్నారు కదా, భద్రాచలాన్ని, భద్రాచల రామాలయాన్ని అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. భద్రాచలం అభివృద్ధిపై చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి కేసీఆర్ కరకట్టను మంజూరు చేశారని, టెంపుల్ సిటీగా భద్రాచలాన్ని, రామాలయాన్ని అన్ని హంగులలో అభివృద్ధి చేసి పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా తమతో చర్చించారని తాతా మధుసూదన్ తెలిపారు.



**-నన్ను గెలిపించండి అభివృద్ధికి చిరునామాగా నిలుస్తా: తెల్లం వెంకట్రావు**

భద్రాచలం టౌన్ రైతుల ఆత్మీయ సమావేశంలో భాగంగా రైతు కుటుంబాలను, శాంతినగర్ కాలనీ వాసులను ఉద్దేశించి వారు భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడు తూ.. భద్రాచలం నియోజ కవర్గ శాసనసభ్యుడిగా తనను గెలిపిస్తే భద్రాచలం నియోజ కవర్గ సమస్యల ను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకా రంతో పరిష్కరించి అభివృద్ధికి చిరునామాగా నిలుస్తానని వారు హామీ ఇచ్చారు. నవంబర్ 30వ తారీఖు జరుగుతున్న ఎన్నికల్లో తన కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సుపరిపాలనను మెచ్చి పలు రైతు కుటుంబాలు ఎమ్మెల్సీ, భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రైతు కుటుంబాలను పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కొండవీటి సుబ్రహ్మణ్యం, కొండవీటి అశోక్, కొండవీటి మోహన్ రావు, కొండవీటి పాపారావు, నాగేశ్వరరావు, చిన్ని, రమేష్, చిరంజీవి తదితరులు ఉన్నారు.

# టూరిస్టును కాదు

- ఐదు సంవత్సరాలకొకసారి పారాషూట్ వేసుకొని రాను...
- ప్రజల్లో ఉండేవాడిని... పిలిస్తే పలుకుతా...
- ఈ గడ్డ వనమాఅడ్డా...నామినేషన్ దాఖలు చేసిన వనమా
- సింగరేణి కార్మికులకు లాభాల్లో సింహభాగం ఇచ్చిన ఘనత కేసీఆర్ ది
- రూ.400కే సిలిండర్ ఇవ్వనున్న కేసీఆర్
- బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధు, వనమా

కొత్తగూడెం, నవంబర్ 10 - ప్రభాతవార్త:



వనమా వెంకటేశ్వరరావు టూరిస్టు కాదు... ఇక్కడే పుట్టాడు... ఇక్కడే పెరిగాడు.. ఈ గడనడ వనమా అడ్డా... ఐదు సంవత్సరాలకు ఓసారి పారాషూట్ వేసుకొని వచ్చేవాడు కాదు... పిలిస్తే పలికే ప్రజల్లో ఉండే కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ తాతా మధు, వనమాలు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే వారితో పాటు ఇతర పార్టీల వారు ప్రజలకు మాయమాటలు చెప్తూ మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారి మాటలు నమనమవద్దని, ఓటర్లకు సూచించారు. వనమా వెంకటేశ్వరరావు కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. వనమా నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అటువంటి నాయకుడిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అనర్నారు. మంచినీటి కోసం అల్లాడే ప్రజల దాహార్తిని కిన్నెరసాని జలాలను అందించిన మహానుభావుడు వనమా అని కొనియాడారు. త్వరలో గోదావరి జలాలను సైతం కొత్తగూడెం నియోజకవర్గానికి తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 76 జీవో ద్వారా కొత్తగూడెం ప్రజలకు పట్టాలి ఇప్పించిన ఘనత వనమాదేనని అన్నారు. అండర్ బ్రిడ్జి మొర్రేడు వాగు బ్రిడ్జి, గోధుమవాగు బ్రిడ్జి ఇలా అనేక కార్యక్రమాలు చేసిన వనమాను గెలిపించాలని కోరారు. రూ.3 వేల కోట్లతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించిన వనమా గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేని లాభాల్లో సింహభాగం కారఇ్మకులకు బోనస్‌గా ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని పథకాలు రాష్ట్ర ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో టీఆరెస్ ప్రభుత్వం ఏర్పడ్డాలని కొత్తగూడెంలో వనమా వెంకటేశ్వరరావు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వనమాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శికి సన్మానం

పాల్వంచ, నవంబర్ 10 - ప్రభాతవార్త:

బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావును బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ మండల బీజేపీ నాయకులు పాల్వంచలోని జగన్నాథపురంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ప్రత్యేక పూజల



అనంతరం వారికి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించారు. ప్రసాదం అందించారు. జిల్లాలో బీజేపీ నాయకులతో పార్టీ స్తితిగతులు తెలుసుకున్నారు. పార్టీలో క్రమశిక్షణతో మెదిలితే చాలా ఎదుగుదల ఉంటుందని, దానికి తానే ఉదాహరణ అని అన్నారు. మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, జలీల్, ముకుందరావు, క్రాంతి, సీతారాం, హాతీరాం, విజయ్, రాంబాబు పాల్గొన్నారు.

# మీలో ఒకడిగా ఉన్నా...

- మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- బీఆర్ఎస్‌లోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేరిక

చంద్రుగొండ, నవంబర్ 10 - ప్రభాతవార్త:

మీలో ఒకడిగా ఇప్పటి వరకు ఉన్నా... మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన విస్త్రతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చేసిన అభివృద్ధిని వివరించారు. మద్దుకూరులోని వెంకటేశ్వరస్వామి, సమ్మక్క



సారలక్క ఆలయాల్లో పూజలు చేసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దామరచర్ల, రామక్కబంజర్, అయ్యన్నపాలెం, చంద్రుగొండ, ఇమ్మడి రామయ్యబంజర్, రావికంపాడు, గుర్రాయిగూడెం, పోకలగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజల నుంచి ఓట్లు అభ్యర్థించారు.

- బీఆర్ఎస్‌లోకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేరిక

మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో పెద్దఎత్తున చేరికలు జరిగాయి. కొత్తగూడెం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంకా రామారావు, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ యాకూబ్ ఆలీ, ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) సమక్షంలో పార్టీలో చేరారు. అదే విధంగా కిషన్‌గౌడ్, కుంచపు కన్నయ్య, బీజేపీకి చెందిన రాంబాబు, లక్ష్మి, యూత్ కాంగ్రెస్‌కు చెందిన వహాబ్‌చోటు, సయ్యద్ బషీర్, రాహుల్, మధు చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.




## సీపీఐ పార్టీకి సర్పంచ్ రాజీనామా

చుంచుపల్లి, నవంబర్ 10 - ప్రభాతవార్త:



మండలంలోనిప్రశాంతినగర్ పంచాయతీ సర్పంచ్ బానోత్ పద్మ సీపీఐ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన రాజీనామా పత్రాన్ని మీడియాకు చూపించారు. లిఖిత పూర్వకంగా తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## నామినేషన్ దాఖలు చేసిన బర్ల వెంకట్రావ్

పాల్వంచ, నవంబర్ 10 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అబ్యర్థిగా ఎలక్ట్రానిక్ మీడియా రంగం నుంచి పాల్వంచ మండలానికి చెందిన బర్ల వెంకట్రావ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి ఆర్డీవో శిరీషకు అందించారు.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

-ముగ్గురు సర్పంచ్‌లతో పాటు 40 మంది ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లోకి

-మండల అధ్యక్షుడి ఇలాకాలో కాంగ్రెస్ పాగా

ములకలపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :

ఏజెన్సీ మండలమైన ములకలపల్లిలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న మండలంలో సీతాయిగూడెం, రామచంద్రాపురం, చౌటిగూడెం సర్పంచ్‌లతో పాటు ఒక డీసీసీబీ డైరెక్టర్, ఒక ఉపసర్పంచ్‌తో పాటు సుమారు 40 మంది వార్డుసభ్యులతోపాటు వారి అనుచరులు 2వేల మందికి పైగా భారీ ర్యాలీగా జగన్నాధపురం నుంచి గండుగులపల్లిలోని కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి జారె ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇలాకాలోని ఓ సర్పంచ్ చక్రం తిప్పడంతో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లయింది. దీంతో బీఆర్ఎస్ బలం ఉన్న మండలంగా ఉన్న ములకలపల్లిలో దాదాపు ఆ పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఎదురైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంత భారీస్థాయిలో నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరడంతో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా లేనట్లే కనిపిస్తుంది. ఇదిలా ఉండగా ఇటీవల మండల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రచారంలో లేకపోవడానికి గల కారణం...ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే పార్టీలో ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఉదాహరణ కాంగ్రెస్‌లో చేరికలు రుజువు చేస్తున్నాయి. దీంతో అసెంబ్లీ ఎన్నికలకు 20 రోజుల ముందే ములకలపల్లి మండలంలో పెద్దస్థాయిలో నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం ఉరకలేస్తుంది.



# పినపాకలో ఆఖరి రోజు 12 నామినేషన్లు

**-మొత్తం 25 మంది నామినేషన్లు దాఖలు**

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10 :** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కీలక ఘట్టం ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. పినపాక నియోజకవర్గంలో చివరి రోజు శుక్రవారం 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అబాద్ పార్టీ అభ్యర్థిగా ఆలెం వెంకటేశ్వర్లు, బీజేపీ పార్టీ అభ్యర్థిగా జ్యోతిష్ణపొడియం, ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా కుంజా సీతారాములు, బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా పాయం సింగరాజు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా కుంజా దుర్గా, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఊకె ముద్దరాజు, ఆలెం నరేంద్ర, జబ్బ కృష్ణ, కుంజా కృష్ణారావు, బానోతు జగ్గారావు, వర్సా శ్రీనివాసరావు, మాలోతు సువర్ణలు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి,



భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు అందజేశారు. ఇప్పటి వరకు పినపాక నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణతోపాటు అదే రోజు అభ్యర్థుల తుది జాబిత ప్రకటించ నున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సెల్ విభాగంగా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పినపాకలో మొత్తం 25 నామినేషన్లు దాఖలు..**

పినపాక నియోజకవర్గంలో మొత్తం 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 3వ తేదీ నుండి 10 తేదీ వరకు 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగా కాంతారావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పొడియం బాలరాజు, అబాద్ పార్టీ అభ్యర్థిగా ఆలెం వెంకటేశ్వర్లు, బీజేపీ పార్టీ అభ్యర్థిగా జ్యోతిష్ణపొడియం, ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా కుంజా సీతారాములు, బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా పాయం సింగరాజు, బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా వజ్జా సాములు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా కుంజా దుర్గా, గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థిగా వజ్జా జ్యోతిబసు, ఇండిపెండెంట్ అభ్యర్థులు పాల్వంచ దుర్గ, బట్టా విజయ్‌గాంధీ, గుగులోతు రమేష్, కొడెం వెంకటేశ్వర్లు, పూనెం రంగయ్య, ఈసం కృష్ణ, వాసం మంగయ్య, ఊకె ముద్దరాజు, ఆలెం కోటి, బానోతు జగ్గారావు, వర్సా శ్రీనివాస్, బానోతు సువర్ణ, జబ్బ కృష్ణ, అలెం నరేంద్ర, కుంజా కృష్ణారావులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలిరండి

**-ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈనెల 13వ తేదీన జరగనున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సభస్థలిని ఏర్పాట్లను పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజల పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడోసారి సీఎం కెసిఆర్‌ను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఇప్పటికే అన్నీ సర్వేలు బిఆర్ఎస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని ప్రజల మనుసులో రాబోయే 30సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకే తెలంగాణ అధికారం కట్టబెడతారని ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని పదికి పది స్థానాలు గెలుస్తామని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కెసిఆర్ ఆనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి సుమారు 60వేల మంది ఈ సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. సభకు ప్రజలను మరింత ఉత్సాహా పరిచేందుకుగాను గాయకుల బృందం హాజరవుతున్నట్లు తెలిపారు.

# సింహం గుర్తుపై జలగం పోటీ



**- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి జలగం నామినేషన్**

**- భారీగా హాజరైన కార్యకర్తలు**

**కొత్తగూడెం, నవంబర్ 10 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ ముందు తన నామినేషన్‌ను దాఖలు చేశారు. జాతీయపార్టీ అయిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఆయన కొత్తగూడెం అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన గుర్తు సింహం గుర్తు ప్రచారంలో ఇక దిగడమే తరువాయి. తొలుత ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేస్తారని అనుకున్నప్పటికీ అనూహ్యంగా ఆయన గుర్తింపు పొందిన జాతీయ పార్టీ నుంచి నామినేషన్‌ను దాఖలు చేశారు. దీంతో గుర్తు కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. పార్టీ గుర్తు సింహాన్ని జలగంకు కేటాయించనున్నారు. కాగా శుక్రవారం ఉదయం నుంచి సంజయ్‌నగర్‌లో జలగం క్యాంపు కార్యాలయం జనంతో కిక్కిరిసిపోయింది. వేలాది మంచి కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. కార్యాలయం పరిసర ప్రాంతమంతా రోడ్లు జనంతో నిండిపోయాయి. జలగం సతీమణి ఆయనకు వీరతిలకం దిద్ది హారతిచ్చి పంపించారు. జలగం క్యాంపు కార్యాలయం నుంచి గణేష్ టెంపుల్ వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి అక్కడి నుంచి నామినేషన్ వేసేందుకు వెళ్లారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడారు. కొత్తగూడెం ప్రాంతం జలగం



రాకముందు జలగం ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ప్రస్తుతం ఎలా ఉందో అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. తను భవిష్యత్తులో ఏం చేస్తానో ప్రజలకు తెలియజేసి వారికి నచ్చజెప్పి ఓట్లు అడగాలని, ఆ ధైర్యం తనకు ఉందని అన్నారు. ఆను పనిచేశాను కనుక తాను గుండె మీద చేయి వేసుకొని తాను చేసిన అభివృద్ధి పనుల గురించి చెప్పుకుంటానని అన్నారు. కాగా ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఏర్పడింది. ఇది వామపక్ష భావాలు కలిగిన రాజకీయ పార్టీ. 1939లో ఇండియన నేషనల్ కాంగ్రెస్ నుంచి చీలి ఏర్పడింది. దీనికి సుభాష్‌చంద్రబోస్ నాయకత్వం వహించారు. పశ్చిమబెంగాల్‌లో పార్టీకి మంచి పట్టు ఉంది. ప్రస్తుతం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జి.దేవరాజన్ పనిచేస్తున్నారు.



## నామినేషనల్ పత్రాలకు పూజలు చేసిన పువ్వాడ దంపతులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమానికి వెళ్తూ వివిధ దేవాలయాల్లో నామినేషన్ పత్రాలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు పూజ చేయించారు. వీడీఓస్ కాలనీలోని శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం, ఎన్ఎస్‌పీ క్యాంపులోని శ్రీ సీతా రామాంజనేయ స్వామివారి దేవాలయం, ఎన్ఎస్‌టీ రోడ్‌లోని స్తంభాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, త్రీ టైన్‌లోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం, తుమ్మలగడ్డలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**




మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభికి ఖమ్మం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ సురభి ప్రమాణ స్వీకారం చేయించారు. పువ్వాడ అజయ్‌కుమార్ వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**డెంగ్యూ వచ్చిన వారి చుట్టుపక్కల ఇంటింటి సర్వే నిర్వహించాలి...**

**అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం,నవంబర్ 10, ప్రభాతవార్త :** పరీక్షలు పెంచి, డెంగ్యూ నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో డెంగ్యూ నియంత్రణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లలో జనవరి 2023 నుండి ఇప్పటి వరకు 456డెంగ్యూ పాజిటీవ్ కేసులు నమోదైనట్లు, గత 2వారాల్లో 26కేసులు నమోదైనట్లు తెలిపారు. డెంగ్యూ పాజిటీవ్ కేసులు పాజిటీవ్ వచ్చిన వారికి చికిత్స అందించ ఆ కేసు ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. పాజీటీవ్ వచ్చిన వారి చుట్టుపక్కల ఇంటింటికి సర్వేచేసి శాంపిల్స్ సేకరించి లక్షణాలను గుర్తించేందుకు పరీక్షలు చేయాలని తద్వారా డెంగ్యూకి గురైన ఇంటితో పాటు చుట్టూ పక్కల ఇండ్లలో కూడా వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పాజీటీవ్ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. డ్రైడే పాటించాలని ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసీ శుభ్రంగా కడిగి ఆరబెట్టిన తర్వాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడీస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి లార్వాలు అంతరిస్తాయన్నారు. ఫాగంగ్ చేయాలని, పీవర్ సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్ధిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఫాగింగ్ చేపట్టాలన్నారు. హోటళ్ళు , వీధి వ్యాపారులు, ఫానిపూరి అమ్మేవారు, ఆహార తయారీ, వడ్డింపు చేసే వారందరికీ టైఫాయిడ్ పరీక్షలు చేయాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులపై సర్వేలెన్స పెంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ బి మాలతి, జడ్పీసీపీవో వివి అప్పారావు, జిల్లా పంచాయితీ అదికారి హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి సైదులు, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీహరికోట అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన ప్రియదర్శిని విద్యార్థినీలు

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 10, ప్రభాతవార్త :** ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ, సీఎస్ఎం విద్యార్దినీలు ఇస్రో, శ్రీహరికోట పారిశ్రామిక సందర్శనను విజయవంతంగా ముగించారు. ఈ సందర్శనలో విద్యార్థులు ఇస్రో దాని విజయాలు, కార్యక్రమాలు,ప్రాఎక్టుల గ్యాలరీలను స్పేస్ మ్యూజియంలను వీక్షించారు. ఇస్రోలో ఇప్పటివరకు అభివృద్ధి చేసిన మొదటి, 2వ లాంచ్ ప్యాడ్స్, వివిధ రకాల రాకెట్లు, ఉపగ్రహాలు వాటి ఉద్దేశ్యాన్ని విశేషాలను సైంటిస్ట్ హన్మంతరావు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్శనకు విద్యార్థులతో పాటు అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, అధ్యాపకులు ముజాఫర్,ప్రవీణ్‌కుమార్, ఆమూల్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా॥ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ... పారిశ్రామిక సందర్శన వల్ల పరిశ్రమలో జరుగుతున్న విధానాలు, ప్రక్రియలు, పని వాతావరణం, నిర్వహణ, ప్రయాత్నాలను తెలుసుకుంటారని, ఆచరణాత్మకంగా అర్దం చేసుకోవడానికి ఇది అనుమతిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పువ్వాడ దంపతుల పూజలు

**రఘునాథపాలెం ప్రభాతవార్త, నవంబర్ 10:**



ఖమ్మం అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం షిర్డీ సాయిబాబా, సీతారామాంజనేయ స్వామి, స్తంభాద్రి లక్ష్మీనరసిం హస్వామి, గుంటు మల్లేశ్వరస్వామి, దాసాంజ నేయ స్వామి దేవాల యాల్లో నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రి దంప తులు పూజలు పూర్తయిన అనంతరం రఘునాథపాలెం మండలంలోని కెవి బంజర గ్రామం లోని రామాల యంలో కూడా పూజలు జరిపి తనకు సెంటిమెంటు కలిసి వచ్చిన కెవి బంజర తూర్పు వైపునుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండా మనోహర్‌రెడ్డి, జడ్‌పిటీసి ప్రియాంక, మాజీ ఛైర్మన్ లక్ష్మీప్రసన్న, నాయకులు కూరాకుల నాగభూషయ్య, మందడపు నరసింహారావు, సుధాకర్, మార్కెట్ ఛైర్మన్ దోరేపల్లి శ్వేత పాల్గొన్నారు.

## తుమ్మల సమక్షంలో రజబ్‌ఆలీ కుటుంబం చేరిక

**రఘునాథపాలెం, ప్రభాతవార్త నవంబర్ 1:**



ఖమ్మం అ సెంబ్లీ స్థా నానికి కాం గ్రెస్ అ భ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో దివంగత సుజాతనగర్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ రజబ్‌ఆలీ కుటుంబ సభ్యులు శుక్రవారం పార్టీలో చేరారు. రఘునాథపాలెం మండలం పాపట పల్లి స్వగ్రామంలో కమ్యునిస్టు యోధుడు రజబ్‌ఆలీ కోడళ్లు గౌస్యాబీ, కాజాబీ కుటుంబాలను తుమ్మల పార్టీలోకి ఆహ్వానించి వారి మెడల్లో కండువాలు వేసి స్వాగతించారు.

# అత్యుత్తమ కేసుల్లో ఖమ్మంకు జాతీయ స్థానం

**- తెలంగాణ ఫింగర్‌ఫ్రింట్ బ్యూరో నివేదిక**

**- ఢిల్లీలో నిర్వహించిన కఠిన పరీక్షల్లో ఎంపిక**

**- వేలిముద్రల ఆధారంగా గుర్తించడంలో శిక్ష**

**- పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్**



**ఖమ్మం క్రైమ్, నవంబర్ 10 :** అత్యుత్తమ కేసుల్లో ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌కు జాతీయ స్థానం దక్కింది తెలంగాణఫింగర్‌ప్రింట్ బ్యూరో నివేదిక ఆధారంగా జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం విశేషం వేలిముద్రల ఆధారంగా పరిష్కరించిన దర్యాప్తు కేసుల్లో జిల్లాకు చెందిన కేసు నిలవడం గొప్ప ఘనతని పోలీస్ కమీషనర్ విష్ణు యస్ వారియర్ పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయ్ ఢిల్లీలో నిర్వహించిన ఫింగర్ ప్రింట్ బ్యూరోల, డైరెక్టర్‌లతో కూడిన 24వ సదస్సు లో వేలిముద్ర నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జాతీయ నేరాల నమోదు సంస్థ సెంట్రల్ బ్యూరో నిర్వహించిన పరీక్షలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం ఫింగర్ ప్రింట్ బ్యూరో సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకుంది. కేసుల దర్యాప్తులో ఇలాంటి టెక్నాలజీ వాడటం వల్ల పోలీస్ కమీషనరేట్‌కు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి ఖమ్మం రెండవ స్థానంలో నిలిచింది. అత్యుత్తమ పనితీరుతో 2020 సంవత్సరంలో నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అజయ్‌తండ గ్రామం ఫింగర్ ప్రింట్ దర్యాప్తు లో వేలిముద్రల ఆధారంగా మలుపు తిప్పింది. అప్పట్లో ఈ గ్రామంలోని దంపతులకు మత్తుమందు కలిపిన ప్రసాదం ఇచ్చి ఇంట్లోని నగదు విలువైన వస్తువులు చోరీ చేసి ప్రాణాలు తీశారు. ఈ ఘటనలో కేసు దర్యాప్తులో భాగంగా ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ శాస్త్రీయంగా వ్యవహరించారు. అప్పట్లో సేకరించిన వేలిముద్రలు యోగేందర్ ను గుర్తించడంలో కీలకంగా మారాయి. దీనిద్వారా ఈ కేసులో నిందితునికి కోర్టు 7ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఢిల్లీ లో ప్రారంభమైన ఈ కఠినమైన మూడురోజుల పరీక్షల్లో 24 వేర్వేరు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫింగర్ ప్రింట్ బ్యూరోల నుండి మొత్తం 112 మంది వ్యక్తులు పరీక్షలో పాల్గొన్నారు. ఖమ్మం పోలీస్ కీర్తి ప్రతిష్టలు వేలిముద్రల సేకరణలో కీలకంగా వ్యవహరించి జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు రావడానికి కృషి చేసిన ఖమ్మం ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ బి. నరేష్‌ను పోలీస్ కమీషనర్ విష్ణు వారియర్ అభినందించారు.

## రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు త్రివేణి విద్యార్థులు ఎంపిక

**ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 10, ప్రభాతవార్త :**



ఎస్‌జిఎఫ్ అండర్ 14 షటిల్ బ్యాడ్మింటన్ విభాగంగా త్రివేణి పాఠశాలకు చెందిన బి వజ్రతేజ, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్దాయిలో మొదటి స్దానంలోనూ వినయ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్దాయిలో 2వ స్దానంలోనూ నిలిచారు. ఈ నెల 9వ తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఎస్‌జిఎఫ్ షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్దాయి ఎంపికలలో విద్యార్థులు పాల్గొని ఈ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి విద్యార్థులను అభినందించి రాష్ట్రస్దాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్దానంలో నిలవాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ విజేతలు అభినందించారు. అన్నింట ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సీఆర్‌వో కాట్రగడ్డ మురళికృష్ణ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జీ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10 :



క్రికెట్ అండర్-17 బాలికల విభాగంలో పాలెబోయిన వైష్ణవి రత్న ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ సీనియర్ గర్ల్స్ కెప్టెన్‌గా, కబడ్డీ అండర్-14 బాలుర విభాగంలో పితానీ దుర్గాభవాన్‌ను రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడలకు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు కోడి ఆదినారాయణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## మణుగూరు డిగ్రీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10 :




మణుగూరు ప్రభుత్వ డిగ్రీ(ఎస్టీ) గురుకుల కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు జి.చరణ్ ఎన్‌సీసీ(జేయూవో) 11(టీ) బెటాలియన్ ఖమ్మం నుండి బెస్ట్ క్యాండెట్ అవార్డును ఎల్‌బీ కళాశాల వరంగల్ నందు ఎన్‌సీసీ దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. ఎం.ఉదయ్‌కుమాం (ఎన్‌సీసీ జేయూవో) హైద్రాబాద్‌లో జరిగిన ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్‌లో, ఎస్.శ్రీహరి ఇంటర్ డిస్ట్రిక్ బాక్సింగ్ ఛాపియంన్ షిప్‌లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులను ప్రిన్సిపాల్ జి.స్వప్నకుమారి, ఎన్‌సీసీ కేర్ టేకర్, ఫిజికల్ డైరెక్టర్, పీఐ స్టాఫ్‌లు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాలో మాలలకు తీరని అన్యాయం

అశ్వాపురం,నవంబర్10,ప్రభాతవార్త.



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఇల్లందు పినపాక ఏజెన్సీ నియోజక వర్గాలలోని మాలలకు తీరని అన్యాయం జరుగుతుం దని మాల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టి రాజారత్నం అన్నారు. శుక్రవారం ఆయన విడుదలచేసిన పత్రికా ప్రకటనలో రాష్ట్రంలో 10శాతం వున్న మాలలను అధికార ప్రతిపక్ష నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప ఎలాంటి ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వారంరోజులలో జిల్లా వ్యాప్తంగా మాల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి రాబోయే ఎన్నికలలో మాలల సత్తా చూపిస్తామని అన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా పంట సాగుచేయాలి

రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :




మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించాలని సహాయ విస్తరణ సంచాలకులు డాక్టర్ స్వర్ణలతాదేవి అన్నారు. మండలంలోని నిడిగొండలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి కేంద్రీయ పత్తిపరిశోధన సంస్థ నాగపూర్ సంయుక్తంగా కిసాన్‌మేళ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్ణలతాదేవి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పత్తిసాగు, ప్రస్తుతం సాగుచేస్తున్న విధంగా కాకుండా అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని సూచించారు. పత్తిసాగులో గులాబీ రంగు పురుగు సోకడం ద్వారా పత్తి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని ముందస్తుగా మందులు పిచికారి చేయడం ద్వారా నివారించవచ్చన్నారు. పంటకాలం పూర్తి కాగానే రోటివేటర్ సహాయంతో పత్తిచెట్టును చిన్నచిన్న ముక్కలుగా చేసి వదిలేస్తే అది మట్టిలో కలిసిపోయి పంటకు బలాన్ని ఇస్తుందని పత్తి చెట్లను కాల్చవద్దని అన్నారు. రబీలో వరిసాగుచేసే రైతులు నవంబరు నెల ఆఖరులోపు నారు చేసుకోవాలని యాసంగిలో దొడ్డురకం వరితోపాటు సన్నరకమైన ఆర్‌ఎస్‌ఆర్ వరిసాగు చేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని, నాటుచేసుకుంటే దిగుబడి తక్కువ రావడంతోపాటు కూలిల కొరత ఉంటుందని అందుకే పత్తిరైతు విత్తనం వెదజల్లితే ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ వస్తుందన్నారు. వరికోసిన తరువాత వరికొయ్యలు గడ్డిని కాల్చకుండా పంట పొలంలో కలియదున్నాలని అన్నారు. పంటలు సాగుముందు దుక్కులు దున్నికొని వచ్చి కొట్టి, పెసరు వేసుకుని పంట పొలంలో కలియ దున్నితే సేంద్రీయ ఎరువుగా తయారై పంటలకు బలాన్ని ఇస్తుందన్నారు. ఈ మేళాలోరైతులకు పంటలు, కూరగాయల సాగుపై అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. శాస్త్రవేత్తలు దామోదర్‌రాజు, వీరన్న, అనిల్‌కుమార్, మల్లయ్య, సునీత, ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి లత, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు, గ్రామర్పంచ్ బీరు లక్ష్మీ, పరుశరాములు, రైతులు మంతపురి యాదగిరి, మాల్లరాజు, రాంరెడ్డి, శాంత, ఆయిల్‌ఫర్ కార్పోరేషన్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## క్రషర్ పనులు నిలిపివేయాలని గ్రామస్తుల ఆందోళన

రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :



మండలంలోని ఇబ్రహీంపూర్ శివారులోని క్రషర్‌లో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నారని ఆగ్రహించిన మాధారం, ఇబ్రహీంపూర్ గ్రామస్తులు శుక్రవారం క్రషర్‌వద్ద పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు గుడి రాంరెడ్డి, దొరగొల్ల బలమ్మ(యాదగిరి) మాట్లాడుతూ గతంలో క్లషర్‌లో బాంబులు పెట్టడం ద్వారా పెద్దఎత్తున శబ్దాలు రావడంతోపాటు భూమి ఇంటి గోడలు పగుల్లు పట్టాయని దీంతో పెద్దఎత్తున ఆందోళన చేయడంతో క్రషర్లు కొన్నినెలలు మూసివేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొత్త వ్యక్తులు క్రషర్లను నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 20ఫీట్లలోతు బోరువేసి అందులో బాంబులు పెట్టి పేల్చడం ద్వారా రాళ్లు ఎగిరిపడి పంటపొలాల్లో పడుతున్నాయని, అదేవిధంగా డస్టు పంటలపై పడుతుండడంతో పంటలు సరిగా పండడం లేదని, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జరుగుతున్నా మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రషర్ పనులు నిలిపివేసి నిర్వాహకులపై శాఖ పరమైన చర్యలు తీసుకుని గ్రామస్తులకు న్యాయంచేయాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అరూరి శ్రీనివాస్, బన్నీ శ్రీనివాస్, రాజు, ఉమ్మగోని ఉప్పలయ్య, సాంబ, రాజేష్, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

బచ్చన్నపేట, నవంబరు 10 ప్రభాతవార్త :



మండలంలోని కొన్నె గ్రామంలో గురువారం తాటికాయల పారుపల్లి పోచయ్య మరణించగా ఆయన ఇంటికి వెళ్లిన కొన్నె సోషల్‌మీడియా ఇన్‌చార్జి కోడూరు శివకుమార్ వారిని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందచేశారు. కొప్పురపు సిద్దారెడ్డి, తాటికొండ రామాంజనేయులు, మల్ల నర్సమ్మ, సిద్దిరాములు, లక్ష్మణ్‌గౌడ్, రామచంద్రయ్య, అంబాల క్రాంతికుమార్, ఇటికాల అభినయ్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి కొమ్ముసాయి రాజీనామా

దేవరుప్పుల, నవంబరు 10 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలో సింగరాజుపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు కొమ్ముసాయి, సంఘం నాయకులు శుక్రవారం పార్టీకి రాజీనామా చేశారు. ఈసందర్భంగా కొమ్ముసాయి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీ కోసం, పార్టీ గెలుపుకోసం కృషిచేసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల గెలుపుకోసం పనిచేయడం జరిగిందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేసినా పట్టించుకోని నాయకత్వం, మొదటినుంచి కష్టపడిన వారికి పార్టీలో విలువలేదని అందుకోసం పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆర్టీకోసం ప్రజలకోసం సేవచేసినా పట్టించుకోని నాయకులు ఎవరు డబ్బులు ఇస్తే వారి భజన పాడుతూ వారిని నెత్తిన పెట్టుకుని ఊరేగుతున్నారని, నేను చేసిన వ్యక్తిగత సేవా కార్యక్రమాలను కూడా పార్టీ ఖాతాలోనే వేయడం జరిగిందని, చేసిన కార్యక్రమాలను అధిష్టానం కానీ లోకల్ లీడర్లు గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. తదుపరి కార్యాచరణను అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## నామినేషన్ వేసిన లిబరేషన్ పార్టీ అభ్యర్థి రమేష్‌రాజా

పాలకుర్తి, నవంబరు 10 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా శుక్రవారం నామినేషన్ వేశారు. ఈసందర్భంగా పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్‌కు పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, సామాజిక కార్యకర్త గుమ్మడిరాజుల సాంబయ్యతో కలిసి నామినేషన్ పత్రాలు అందచేశారు.


# ఘనంగా ముగిసిన కళా ఉత్సవాలు

మహబూబాబాద్‌రూరల్, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లాస్థాయి కళా ఉత్సవాలను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంఎంవో చంద్రశేఖర్, ఎంఈవో పుల్‌చందులు మాట్లాడుతూ విద్యార్థులు రెండురోజుల పాటు కళా ఉత్సవ కార్యక్రమంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. క్రీడల్లో, వివిధ కళల్లో గెలుపు ఓటములు సహజమని కష్టపడి శ్రమించినప్పుడే విజయాలు సాధించవచ్చన్నారు. ఈ కళా ఉత్సవాల్లో 10అంశాల్లో పోటీలు నిర్వహించామని, నటన నృత్యాలు వాయిద్య, సంగీతం, సాహిత్య రంగాల్లో మానుకోట జిల్లాకు విశిష్ట స్థానం ఉందని కళల్లో కూడా విద్యార్థులు ప్రావీణ్యం సాధించినప్పుడే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మందుల శ్రీరాములు, సహాయ అధికారి సుధాకర్, రెడ్‌క్రాస్ ఆర్గనైజర్ టివి ప్రసాద్, ఆజాద్ చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, వసంత, ముని, శ్రీనివాస్, సిఆర్‌పిలు బాబులాల్, రవీందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మానుకోట కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా రాము



మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ జాయింట్ సెక్రటరీగా సూరనేని రామును జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరనేని రాము మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో పనిచేస్తానన్నారు. జిల్లాలోని ప్రతి కార్యకర్తతో మమేకమై పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసుకుంటూ వెళితే పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ గెలుపు కోసం ఆహర్నిశలు కృషిచేస్తానని అన్నారు.

# విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

కురవి, నవంబర్10, ప్రభాతవార్త

మండలంలోని సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో వరంగల్‌కు చెందిన ఈడు టు ఆల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు విద్యాసామగ్రి, బూట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధరావత్ వెంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయాలనే ఆలోచన చాలా మంచిదని ఈ సంస్థ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు లాభం చేకూరాలని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు ఎర్రగుంట్ల అంబదాస్, భూపతి వెంకన్నలు మాట్లాడుతూ.. మొదటగా మేము చదువుకున్న పాఠశాల నుండి సేవా కార్యక్రమాలు ప్రారంభించాలని ఈ పాఠశాలను ఎంచుకోవడం జరిగిందన్నారు. మా సంస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మావంతు సహాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మద్దెల నాగరాజు, మల్లేష్, ఎసెంసి చైర్మన్ వెంకట నర్సయ్య, ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, మాధవరావు, తాతారావు, అస్మత్‌పాషా, అంజద్‌పాషా, విజయ్, సంధ్యారాణి, సురేష్, అంగన్వాడీ టీచర్లు నాగేంద్ర, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## నామినేషన్‌కు భారీగా తరలిన సిపిఎం శ్రేణులు



గార్ల, నవంబర్10 ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి సిపిఎంపార్టీ అభ్యర్థిగా సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జాతీయ కమిటిసభ్యులు గార్లవాసి పాలడుగు భాస్కర్ మధిరలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం మండల సిపిఎం, సిఐటియు, కార్మిక, అనుబంధ సంఘాలు భారిసంఖ్యలో తరలి వెళ్ళారు. దళారులకు, పోరాటదారులకు మధ్య జరుగుతున్న అసెంబ్లి ఎన్నికల్లో ప్రజల సమస్యల కోసం పోరాటాలు సాగిస్తున్న వామపక్షాల అభ్యర్థులకు ఓట్లు వేసి అధికమెజార్టితో గెలిపించాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. నిత్యవసర సరుకుల ధరలపెరుగుదల, రేషన్‌కార్డుల అందజేత, పెట్రోల్,గ్యాస్ ధరలను, తదితర ప్రజాసమస్యలపై నిత్యం ప్రభుత్వాలతో పోరాడుతున్న వామపక్షాల అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీలో ప్రజాగొంతుకను వినిపించేందుకు అసెంబ్లికి పంపించాలని, మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కార్మికసంఘం నాయకులు పాలడుగు భాస్కర్‌కు ఓట్లువేసి అత్యధిక మెజార్టితో గెలిపించి తీరాలని మధిర నియోజక వర్గం ప్రజలను ఆయన ఈసందర్భంగా కోరారు. నామినేషన్‌కు తరలిన వారిలో సిఐపెం, సిఐటియు, వివిధ ప్రజాసంఘాలు, కార్యకర్తలు, అభిమానులు భూక్యహరి, కందునూరి కవిత, అలవాల సత్యవతి, సుజాత, ఈశ్వరలింగం, వెంకటేశ్వర్లు, లోకేశ్వరరావు, గోవిందు, వీరస్వామి, రేకంశ్రీను, జడశ్రీను, తాళ్ళూరి రవీందర్, తదితరులున్నారు.

# చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గల స్టాటిక్ సర్వే లెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్టును శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసి సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# పరిశీలించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి, నంది మేడారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మద్దతు ధర అంశంలో ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967వ 1800042500333 నందుల సంప్రదించాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని, రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు, రాళ్లు లేకుండా శుభ్ర పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులున్నారు.

# వేములవాడ బిజెపిలో వీడిన ఉత్కంఠ

- బిజెపి అభ్యర్థిగా వికాస్ రావు

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ బిజెపిలో ఉత్కంఠ వీడింది. నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా చెన్నమనేని వికాస్‌కు శుక్రవారం బిఫామ్ ఇచ్చారు. శుక్రవారం రోజున వికాస్ నామినేషన్ దాఖలు చేశారు.

తుల ఉమకు టికెట్... వికాస్ రావుకు బిఫామ్..: అసెంబ్లీ అభ్యర్థులుగా గత కొద్ది రోజులుగా ఎవరికి వారే అభ్యర్థులు ప్రకటించుకుంటూ పార్టీలో కొనసాగారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత పార్టీల అభ్యర్థులను ప్రకటిస్తూ జాబితాలను అంచలవారీగా విడుదల చేశారు. అయితే మొదటి రెండు జాబితాలలో వేములవాడ అభ్యర్థి ఎవరు అనేది సస్పెన్స్ కొనసాగింది. మూడో జాబితాలో తుల ఉమ టికెట్ దక్కించుకుంది. ఆమెకు బిజెపి టికెట్ వచ్చినప్పటి నుంచి పార్టీ క్యాడర్ ఎవరు సహకరించలేదు. మొదటి నుంచి బిజెపి టికెట్ తనకే అంటున్న వికాస్ వేములవాడ టికెట్‌లో మార్పు ఉంటుందని తర్వాత వచ్చే జాబితాలో తన పేరు ఉంటుందని చెప్పుకొచ్చారు. నామినేషన్లు మొదలైనప్పటి నుంచి చివరి రోజు వరకు ఏ జాబితాలో కూడా వికాస్‌కు చోటు దక్కలేదు. దీంతో చివరి రోజున తులా ఉమా వేలాది మందితో ర్యాలీగా తరలి వచ్చి నామినేషన్ వేశారు. ఉమా నామినేషన్ వేసిన కొద్ది నిమిషాల్లోనే చెన్నమనేని వికాస్‌కు బిఫామ్ ఇవ్వడంతో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. సమాచారం అందుకున్న తుల ఉమ మీడియా ముఖంగా మాట్లాడుతూ కంట తడి పెట్టుకుంది. బిజెపిలో టికెట్ మార్పుతో ఒకసారిగా రాజకీయం వేడెక్కింది.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసిటిలు,
# పోలీస్ బలగాలతో నిరంతరం గస్తీ

- ఎన్నికల పరిశీలకురాలు వినిత సాహు

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త: సిరిసిల్ల వేములవాడ స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూటర్ అండ్ రిసెప్షన్ కేంద్రల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా సిసి కెమెరాల నీడలో కేంద్ర, జిల్లా బలగాలతో పకడ్బంది నిఘా ఏర్పాటు చేయడ జరిగిందని ఎన్నికల పరిశీకురాలు వినిత సాహు అన్నారు. శుక్రవారం జిల్లాలో వేములవాడ సిరిసిల్ల స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసుకోనేలా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియా సజావుగా సాగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. భద్రత, బందోబస్తు ఏర్పాట్లును ఎస్పి వివరించారు. ఎన్నికల ఫిర్యాదులను మొబైల్ నెంబర్ 8121258834 ఫోన్ చేయవచ్చు అని ఎన్నికల అధికారికి వివరించారు. వీరి వెంట అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు ఉదయ్ రెడ్డి, నాగేందర చారి ఆర్ఎస్ఐ జునైద్ ఉన్నారు.



# 23 మంది అభ్యర్థులకు 35 నామినేషన్‌లు

## ఆఖరి రోజు 17 నామినేషన్‌లు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

నామినేషన్‌ల పర్వానికి చివరిరోజు అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి గాను 17 నామినేషన్‌లు దాఖలయ్యాయి. ఇందులో ప్రధానంగా బిజెపి, జనసేన పార్టీలు బలపర్చిన ముయ్యబోయిన ఉమాదేవి, భారత చైతన్య యువజన పార్టీ నుండి మనుగొండ వెంకటముత్యం, బహుజన ముక్తి పార్టీ నుండి ధరావత్ హనుమంతరావు, గోడ్వాన గణతంత్ర్య పార్టీ నుండి కన్నెబోయిన వెంకట నర్స య్య, యుగ తులసి పార్టీ నుండి తాటి నవీన్, స్వతంత్ర్య అభ్యర్థులుగా తంబళ్ళ రవి, వూకే ముక్తేశ్వరరావు, కుంజా నాగమణి, సున్నం నాగమణిలు నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈ క్రమంలో ఆఖరి రోజు 17 నామినేషన్‌లు దాఖలయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు తెలిపారు. దీంతో నామినేషన్‌లు ముగిసే నాటికి మొత్తం 23 మంది అభ్యర్థులకు గాను 35 నామినేషన్‌లు దాఖలయినట్లు ఆర్‌ఓ తెలిపారు.










## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పేట విద్యార్థిని ఎంపిక



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

రాష్ట్రస్థాయి ఛెస్ పోటీలకు అశ్వారావుపేట పట్టణానికి చెందిన విద్యార్థిని కేశిబోయిన భవ్యశ్రీలక్ష్మి ఎంపిక కాబడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ -13 స్థాయి ఛెస్ పోటీలు గురువారం గంగారంలోని సాయిస్ఫూర్తి డివివి స్కూల్ ప్రాంగణంలో జరిగాయి. ఈ ఛెస్ అకాడమీ టోర్నమెంట్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150 మంది విద్యార్థులు పాల్గొనగా భవ్యశ్రీలక్ష్మి తృతీయ బహుమతి సాధించింది. ఈ క్రమంలో భవ్యశ్రీ రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లాల్‌బహుదూర్ స్టేడియంలో జరిగే టోర్నీలో పాల్గొననుంది.

## కాంగ్రెస్‌లో 20 కుటుంబాలు చేరిక



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మండలంలోని అచ్యుతాపురం ఎంపిటిసి సిగ్మెంట్ పరిధికి చెందిన 20 కుటుంబాల వారు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపిటిసి కాసాని దుర్గ తదితరులు పార్టీలో చేరగా తుమ్మల వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మురళి, చంద్రశేఖర్, కొనకళ్ళ చెన్నారావు, లక్ష్మయ్య, ముత్యాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యయసాయ మార్కెట్‌కు ఐదు రోజుల సెలవు

*మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త*

నేటి నుండి నాలుగు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్‌కు సెలువు ప్రకటించినట్లు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11, 12న వారంతపు సెలువు ఉందని, 13న సోమవారం దిపావళి పండుగకు ప్రభుత్వ సెలవు ఉన్నందున 14న వ్యాపారస్తుల కొరిక మేరకు మార్కెట్ యర్డు బందు చేస్తున్నట్లు తెలిపారు. రైతులందరు తిరిగి ఈ నెల 15 బుధవారం మాత్రమే మార్కెట్‌కు సరుకులు తీసుకరావాలని కోరారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

## సత్తుపల్లిలో 41 నామినేషన్లు దాఖలు




*సత్తుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకోవడానికి గడువు శుక్రవారంతో ముగిసింది. సత్తుపల్లిలో 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు వివిధ పార్టీలకు చెందిన 28 మంది అభ్యర్థులు 41 అప్లికేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తికి అందజేయడం జరిగింది. గత 9 రోజులుగా జరిగిన నామినేషన్లు దాఖలు చేసే ఘట్టం శుక్రవారం నాటికి ప్రశాంత వాతావరణంలో తెరపడింది. గురువారం రోజు




ఒక్కరోజే 10 మంది దాఖలు చేయగా, వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు 15 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి తెలిపారు. సీపీఐ బలపరిచిన కాంగ్రెస్

అభ్యర్థి డా. మట్టా రాఘమయి 2 సెట్లు, డాక్టర్ దయానంద్ రెండు సెట్లు చొప్పున, బీఆర్ఎస్ అ భ్యర్థిగా పోటీ చేస్తున్న తాజా ఎమ్మెల్యే రెండు సెట్లు, జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి నంబూరి




రామలింగేశ్వరరావు రెండు సెట్లు, ఇతర పార్టీలకు చెందినటువంటి వారితో కలిపి నామినేషన్ల ఘట్టం చివరి రోజుకు 41 అప్లికషన్లు దాఖలు చేశారు. నామినేసన్లు కార్యాలయ సమీపంలో క ల్లూరు ఏసిపి బి. రామానుజం ఆధ్వర్యంలో సత్తుపల్లి టౌన్,, రూరల్ సీఐలు జె. మోహన్‌రాబు,సిహెచ్. హనోక్, డివిజన్‌లోని పలు స్టేషన్‌ల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పారా మిలట్రీ పోలీసులు గట్టి పోలీస్ భద్రత మధ్య ప్రశాంత వాతావరణంలో నామినేష్ల ఘట్టం ముగిసింది.




## సామర్థ్యాల పెంపుదల కోసమే తొలిమెట్టు



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

విద్యార్థిని, విద్యార్థుల కనీస సామర్థ్యాల పెంపుదల కోసమే తొలిమెట్టు కార్యక్రమమని అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి హరిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమావేశాలలో ఉపాధ్యాయులందరూ తమ అనుభవాలను పంచుకోవాలని, బోధనలో ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించడానికి తగిన పరిష్కారాలను తెలుసుకోవాలని అందుకు కాంప్లెక్స్ సమావేశాలే సరైన వేదిక అని అన్నారు. యుడైస్‌లో విద్యార్థుల సంఖ్య, హాజరు పట్టికలోని విద్యార్థుల సంఖ్య సమానంగా ఉండాలని, విద్యార్థులకు కేటాయించిన శాశ్వత విద్యా సంఖ్యను రిజిస్టర్‌లో నమోదుచేయాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ కార్యదర్శి రామ్‌ప్రసాద్, రీసోర్స్ పర్సన్ కట్టా మధు, శ్రీనివాసరావు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ 105వ ఆవిర్భావ వేడుక



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం యూనియన్ బ్యాంక్ బ్రాంచి కార్యాలయంలో శుక్రవారం యూనియన్ బ్యాంక్ 105వ ఆవిర్భావ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న వివిధ రకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ బ్రాంచ్ మొత్తం రూ.64కోట్లు టర్నోవర్ నిర్వహిస్తుండగా ఇందులో రూ.29 కోట్లు డిపాజిట్‌ల రూపంలో మిగిలినవి రుణాల రూపంలో ఇచ్చినట్లు తెలిపారు. ముద్ర, హౌసింగ్, పిఎం, ఇజిపి, డ్వాక్రా, విద్యా రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రంజిత్, క్యాషియర్ అలీ, మధులత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ వ్యవస్థ సమగ్రాభివృద్ధే లక్ష్యం

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త:*

తనను అశ్వారావుపేట ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతీ వ్యవస్థ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మీడియాతో సమావేశంలో మాట్లాడుతూ నన్ను నమ్మి నేనున్నా అని భరోసా కల్పించిన మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, సహకరిస్తున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, భట్టివిక్రమార్క, రేణుకాచౌదరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను గత 10 సంవత్సరాలుగా నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. నాకు డబ్బు, బలం లేకపోయినప్పటికి మనోధైర్యంతో నియోజకవర్గ ప్రజల ఆదరణతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. నన్ను గెలిపిస్తే అభివృద్ధి ప్రతీ గుండెకు హత్తుకునే విధంగా పనిచేసి చూపిస్తానని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. నన్ను ఆదరించి అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

## విధుల పట్ల అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అలసత్వం

**కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :**
విధుల పట్ల అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అలసత్వం ప్రదర్శిస్తున్నారని గురువారం వార్త ప్రతిక్రలో ప్రచురితమైన సంఘటన మరువక ముందే కొత్తూరు తండా అంగన్వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయురాలు తనకు ఇష్టం వచ్చిన రీతిలో విధులు నిర్వర్తించడం స్వయంగా కారేపల్లి, కామేపల్లి సంయుక్త మండలాల ప్రాజెక్టు అధికారిని దయామని పరిశీలనలో వెలువడటం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే... విధుల పట్ల అంగన్వాడీ ఉపాధ్యాయుల అలసత్వం అనే వార్త పత్రికలలో వచ్చిన వార్తకు స్పందించిన సీడీపీవో దయామని శుక్రవారం అంగన్వాడీలు తనిఖీ చేపట్టారు. ఇందులో



బాగంగా గాంధీనగర్ సెక్టార్‌లోని కొత్తూరు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో కనీసం ఒక్కరు కూడా పిల్లఉ లేకపోవడం, గర్భిణీ స్త్రీలు ఎవ్వరు రాకున్నా వారికి రేషన్ ఇచ్చినట్లు ఉండటం విస్మయానికి గురి చేసింది. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన గుడ్లు 77 ఉండాల్సి ఉండగా 109గుడ్లు ఉండటం, పాలు 7లీటర్ల 800 ఎమ్ఎల్ బదులుగా... 11లీటర్లు ఉన్నాయి. స్టాక్ ఉండవల్సిన దానికంటే ఎక్కువగా ఉందని ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానాలు చెప్పిందన్నారు. అంగన్వాడీ లెవెల్ యానిటరింగ్ కమిటీ రిజిస్టర్‌ను గత 6నెలల నుంచి సరిగా రాయకపోవడం అన్నింటికంటే ముఖ్యంగా ఉపాధ్యాయురాలు అని గుర్తించబడే యూనిఫామ్ సైతం లేకుండా రావడం జరిగిందని దయామని వెల్లడించారు. ఇట్టి విషయాలపై పూర్తిస్థాయి వివరణను తమకు తెలపాలనీ, లేనిచో వేటు తప్పదని హెచ్చరించారు. ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తేనే తప్ప అంగన్వాడీ కేంద్రాలలో ఇలాంటి లోటుపాట్లను సరిదిద్దే అవకాశం ఉంటుందని స్థానికులు తెలిపారు. చాలా అంగన్వాడీ కేంద్రాలలో ఉపాధ్యాయులు సరిగా పిల్లలను చూడటం లేదని విమర్శలు రావడంతో అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పలువురు తల్లిదండ్రులు తెలపడం గమనార్హం.

# మద్దతుపై టిడిపి అభిప్రాయ సేకరణ సమావేశం

**కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :**
తెలంగాణాలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అధినాయకత్వం నిర్ణయం మేరకే కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేస్తామని ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లిలో జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండేపూడి



శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఎన్నికల్లో తెలుగుదేశం క్రియాశీలకం కాబోతుందని ఆ దిశగా అభిప్రాయం సేకరణ చేపట్టి పార్టీ నాయకత్వానికి అందజేయనున్నామన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్ధి మాలో రాందాస్‌నాయక్ వైరా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాద్యులను కలిసి మద్దతు ఇవ్వాలని కోరారని ఆ విషయాన్ని సైతం రాష్ట్ర జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికలలో తెలుగుదేశం ఎటువైపు ఉంటుందో రాష్ట్ర ప్రజానీకం చూస్తుందని ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అందరి కోరిక మేరకు తెలుగుదేశం నిర్ణయం ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ పట్ల హర్షం

**కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :**
మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్‌తో మైనార్టీలు హర్షం వ్యక్తం స్తున్నారని ముస్లీం సంక్షేమ కాంగ్రెస్ లక్ష్యమని జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని గాజుల తండా గ్రామంలో ఆయన మాట్లాడుతూ.... మైనార్టీలకు ఆర్థిక ఉద్దరణ, సాధికరాత 6 నెలల్లోపు కుల గణనను చేపట్టి ఉద్యోగాలు, విద్య ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మైనార్టీలతో సహా అన్ని వెనుకబడిన తరగతులకు న్యాయమైన రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమ బడ్జెట్‌ను రూ. 4కోట్లకు పెంచడంతో పాటు ప్రత్యేక మైనార్టీ సబ్ ప్లాన్ విద్య, ఉపాధి, ఈక్విటీకి నిబద్దత అబ్దుల్ కలాం తౌపా ఏ తలీమ్ పథకం పీజీ చేసిన మైనార్టీ యువతకు రూ. లక్ష సాయం సిక్కు మైనార్టీ పైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మైనార్టీ సంస్థల్లో ఖాళీల భర్తీకి హామీ ఉద్దూర మీడియం టీచర్ల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ అన్ని మతాల పూజారులకు నెలకు రూ. 10 నుండి 12వేలు గౌరవ వేతనం ముస్లీం, క్రిస్టియన్ శ్మశాన వాటికల కోసం భూమి, ఇల్లు లేని మైనార్టీ కుటుంబాలందరికీ ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు సమకూర్చున్నట్లు తెలిపారు. మైనార్టీలకు చెందిన కొత్తగా పెళ్ళైన జంటలకు రూ. 1.6లక్షల సాయం మతపరమైన హక్కులు, సంస్కృతి రక్షణ నిరుద్యోగ మైనార్టీ యువత, మహిళలకు సబ్సిడీ రుణాలు అందించడం కోసం సంవత్సరానికి రూ. 1,000కోట్లు పాత బస్తీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కులి కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ లాంటి కీలక హామీలు ఉన్నాయని, మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.

## 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



**కారేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని భజ్యాతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీలోని 30కుటుంబాలకు చెందిన వారు శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ వైరా నియోకవర్గ అభ్యర్ధి బానోతు మదన్‌లాల్ స్వగృహంలో బీఆర్ఎస్ మండల నాయకుడు అజ్మీరా నరేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మదన్‌లాల్ వారికి గులాబి కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. 9సంవత్సరాల సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పరిపాలన, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నాట్లు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్ధి మదన్‌లాల్ గెలుపు కోసం మత శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా మోహన్‌రావు, భూక్యా మోతిలాల్, రామారావు, అజ్మీరా శంకర్, బద్దులాల్, అజ్మీరా సురేష్, అజ్మీరా సోమ్లా, అజ్మీరా రాణియాతోపాటు గిద్దవారిగూడెంకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తెల్లగర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి





**కొణిజర్ల,నవంబర్10,ప్రభాతవార్త:**
ప్రస్తుత ఎన్నికల నియమావళి ఓటు వినియోగించుకోవడంలో యువత యొక్క పాత్రపై అవగాహన కల్పించడానికి స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం ఎంపిడివో కె.మహాలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించి ఓటు అనేది భారత రాజ్యాంగం ఇచ్చిన అధికారమని, ఆ అధికారాన్ని బాధ్యతగా భావించి ప్రతిఒక్కరూ తమ ఓటును సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా ఎవరైనా ఓటుకు అప్లై చేయకపోతే వచ్చే మరోసారైనా రిజిస్టర్ అయి ఓటు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రభాకర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రాజకీయ పార్టీలు మా గ్రామాభివృద్ధిని పట్టించుకోండి

**కారేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :**
బొగ్గుగనుల పుట్టినిల్లు సింగరేణి గ్రామం. అభివృద్ధిని రాజకీయ పార్టీలు పట్టించుకోని, సహకరించాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణి గ్రామ సమీపంలో బొగ్గు గనులు బయటపడగా, గొగ్గుగనులకు ఆ గ్రామం



పేరే పెట్టుకున్న సింగరేణి సంస్థ రికార్డ్ స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని చేస్తూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అయితే మన దేశంలోనే అగ్రగామి సంస్థగా ఇప్పటికీ కొనసాగుతున్న సింగరేణి సంస్థకు పుట్టినిల్లు అయిన సింగరేణి ఉరఫ్ కారేపల్లి గ్రామం మాత్రం నేటికి పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోలన్నారు. సమైక్య రాష్ట్ర పాలనలో ఎంతో నిరాదరణకు గురైన సింగరేణి గ్రామం స్వరాష్ట్రమైన తెలంగాణాలోనైన అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు ఆశించినా, అభివృద్ధి మాటేమోగాని కనీసం తగిన గుర్తింపుకైనా సింగరేణి గ్రామం నోచుకోలేదని ఆదేవన వ్యక్తం చేశారు. సింగరేణి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, ఈ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ సింగరేణి గ్రామానికి చెందిన మ్యానిఫెస్టో పేరుతో ఒక కరపత్రం రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల 30న జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికలోలన వైరా శాసన సభ నియోజవకర్గం నుండి పోటీ చేస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులకు మా ఊరు మా మ్యానిఫోస్టో పేరుతో ఈ వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని వివరిస్తూ రాజకీయ పార్టీలు మపరిశీలించాల్సిందిగా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వం ఇప్పటికైనా సింగరేణి గ్రామ ఘన చరిత్రను గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే గాక సింగరేణి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతూ 10అంశాలతో ఈ మ్యానిఫోస్టోను అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అనాధిగా ఆయుర్వేద వైద్యానికి ప్రత్యేక స్దానం



**కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :**
అనాదిగా ఆయుర్వే వైద్యానికి ప్రత్యేక స్దానం ఉందని ఆయుర్వేద దేవుడు ధన్వంతరి అని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు జి తన్మయి శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆయుష్ హాస్పిటల్‌లో డా॥ జి తన్మయి ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఔషద శాస్త్రాన్ని సూచించిన ఆయుర్వేద దేవుడుగా ప్రసిద్ధి చెందిన ధన్వంతరి పూజ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... పూర్వకాలం నుండి ఆయుర్వేద వైద్యానికి ప్రాముఖ్యం ఉందని, ఆయుర్వేదంతో అన్ని జబ్బులను నయం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది డా॥ జి తన్మయి, స్వాతి, ప్రభాకర్, మండల వైద్యాధికారి డా॥ సురేష్, డా॥ శేష్ట, డా॥ ప్రభంద, డా॥ తులసిదాస్, పల్లె దవాఖాన డాక్టర్లు, సూపర్‌వైజర్ సూర్యం, పద్మ, సీహెచ్‌వో భద్రయ్య, స్టాప్ నర్సులు పాల్గొన్నారు.

## రాందాస్ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు

**కారేపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త :**
వైరా కాంగ్రెస్ అభ్యర్ధి మాళోత్ రాందాస్‌నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ దేవాలయం నందు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుగులోత్ నాగవేణి శుక్రవారం ఆ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. దాస్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం



**కల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామంలో పశుగణాభివృద్ధి, పశు సంవర్ధకశాఖ నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని పశువైద్యాధికారి డా. కె. మమత ప్రారంభించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భాశయ వాపు, గర్భాశయంలో చీము చేరడం, పడ్డలలో గర్భాశయ పెరుగుదల లోపం, అండాశయ లోపాలకు చికిత్స నిర్వహించారు. పశువులకు చూడి పరీక్షలు, ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భాధారణ చేయడం, దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు. అందులో భాగంగా పశువైద్యాధికారి మమత మాట్లాడుతూ పశువులు తిరిగి కట్టడానికి కారణాలు చూడి పశువుల యాజమాన్యం, దూడలలో రక్తహీనత నిర్మూలన గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ శ్రీనివాస్, జేవీఓ రాధాకృష్ణ, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్, అప్పారావు, శివకృష్ణ, కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## ప్రైవేట్ అధ్యాపకులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది: సండ్ర



**కల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రైవేట్ అధ్యాపకులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సండ్ర కల్లూరు పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలను, అధ్యాపకులను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, అభివృద్ధిని మరింత కొనసాగించే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరో అవకాశం కల్పిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎఎంసి చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ షేక్ కమ్లి, యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ వర్క్‌షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే తనయుడు



**సత్తుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు సమీపంలోని చంద్రాగార్డెన్ వద్ద ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాన్ని తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తనయులు సండ్ర భార్గవ్, తేజాలు శుక్రవారం ప్రారంభించారు. ప్రతి ఏడాది దీపావళి సందర్భంగా ఇదే ప్రదేశంలో స్థానికులు ఏర్పాటు చేసుకుంటున్న ఒకటి నుండి 10 దుకాణాలను ఈ సారి కూడా ఏర్పాటు చేయగా, ఈ మందుగుండ్ల సామాగ్రి దుకాణాన్ని వారు ప్రారంభించారు. వీరి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, వ్యాపార నిర్వాహకులు పాల్గొన్నారు.

## సంభాని కాంగ్రెస్ పార్టీలోకి ఒక్కడే వచ్చారు.. ఒక్కడే పోయారు..



**కల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

మాజీ మంత్రి సంభాని కాంగ్రెస్ పార్టీలోకి ఒక్కడే వచ్చారు.. ఒక్కడే పోయారని ఆయన వర్గీయులు తెలిపారు. శుక్రవారం కల్లూరులో ఆయన వర్గీయులు లక్కినేని రమేష్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లెల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహా సముద్రం లాంటిదని, కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీలో సంభానిని గెలిపించి, మంత్రి చేసిన ఘనత కూడా కార్యకర్తలేదనని, మాములు ఉద్యోగిని తీసుకువచ్చి సత్తుపల్లి ప్రజలు మంత్రిని చేశారని, అటువంటి పార్టీ ప్రజలను వదిలేసి వేరే పార్టీలో చేరటం అవివేకమని అన్నారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో ఉండి మట్టా రాగమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని తీర్మానించుకున్నారు. మట్టా దయానంద్ ఆధ్వర్యంలో సంభాని వర్గీయులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్, జూనియర్ తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి మట్టా రాగమయిని గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో నున్నా రామకృష్ణ, కొత్తూరు ప్రభాకర్‌రావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ చౌదరి, దారా రంగా (కాంగ్రెస్ రంగా), లక్కినేని రమేష్, మరసకుంట్ల బాలశౌరి, ఏనుగు సత్యంబాబు, ఉస్మాన్, ఇబ్రహీం, ఇస్మాయిల్, తురాబలి, యనమల రాము, నల్లగట్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి
## సమావేశంలో రాజ్య సభ సభ్యులు బండి



**సత్తుపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్‌ది అని పథకాలు ప్రతి ఇంటింటికి ప్రచారం చేస్తూ వివరించాలని ప్రముఖ వ్యాపారవేత్త, హెటిరో డ్రగ్ అధినేత రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి కార్యకర్తలకు, నాయకులకు దశా, దిశా నిర్దేశం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన గెలుపుకోసం అందరూ కలిసి కట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా సత్తుపల్లిలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పై విధంగా అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో మండలాల్లోని మారు మూల గ్రామాలలో సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని అట్టి పథకాలను ప్రజలకు వివరించాలని పార్థసారథిరెడ్డి కోరారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, బీసీ బంధు తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ఇంటింటికి ఆందాయని, ఈ పథకాలను కార్యకర్తలు, నాయకులు ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని ఎంపి బండి పార్థసారథిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి దొడ్డా హైమావతి శంకరరావు, జెడ్పిటిసి కె. రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మర్ కూసంపూడి మహేష్, డిసిసిబి డైరెక్టర్లు చల్లగుళ్ల కృష్ణయ్య, గొర్ల సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అద్యక్షులు వల్లభనేని వవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## సిపిఎం అభ్యర్థి నామినేషన్‌కు తరలివెళ్ళిన కార్యకర్తలు



**పెనుబల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త**

సిపిఎం అభ్యర్థి మాచర్ల భారతి నామినేషన్ కార్యక్రమానికి శుక్రవారం పెనుబల్లి నుండి కార్యకర్తలు మోటార్‌సైకిళ్ళు, ఆటోలలో తరలివెళ్ళారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆధ్వర్యంలో వియం. బంజర్, పెనుబల్లిలో మోటార్ సైకిల్ ర్యాలి నిర్వహించి, సిపిఎం అభ్యర్థి మాచర్ల భారతి ఎన్నికల గుర్తు సుత్తి, కొడవలి, నక్షత్రానికి ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు గుడిమెట్ల బాబు, చలమాల నరసింహారావు, కండే సత్యం, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు సాయి శేషు, మహిళా సంఘం నాయకురాలు నాగమణి, భూక్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కారెక్కిన సంభాని

**పెనుబల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఏళ్ళ తరబడి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తే కార్పోరేట్ వ్యక్తులకే కాంగ్రెస్ పార్టీ సీటు ఇచ్చిందని, కనీసం సీటే వేరొకరికి కేటాయించే సమయంలోనైనా తనకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను అభిమానించే కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని అన్నారు.

## రాగమాయికి టిడిపి నాయకుల మద్దతు



**కల్లూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన టిడిపి అధ్యక్షులు కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయికి మద్దతు ప్రకటించారు. శుక్రవారం కల్లూరు కృష్ణ మ్యాంగో యార్డులో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ టిడిపి వారు కాంగ్రెస్ పార్టీ పథకాలను చూసి ఆకర్షితులై మట్టా రాగమయికు మద్దతు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలలో అందరం కలిసి మెలిసి మట్టా రాగమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నున్నా రామకృష్ణ, కొత్తూరు ప్రభాకర్‌రావు, కాకర్ల రంగారావు, బానోత్ చిట్టిబాబు, తల్లాడ, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, వేంసూరు మండలాల టిడిపి నాయకులతో పాటు పసుమర్తి చందర్‌రావు, బాగం ప్రభాకర్ చౌదరి, దారా రంగా (కాంగ్రెస్ రంగా), ఏనుగు సత్యంబాబు, నల్లగట్ల పుల్లయ్య, ఎస్‌కె. ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం అందుబాటులో ఉండేది నేను

**ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేశా**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ**

**మద్దులపల్లి, తెల్దారుపల్లిలో ప్రచారం**

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

నిత్యం మీకు అందుబాటులో ఉండే నేను ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడుతున్నాని బిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలో, మ్యానిఫేస్టో విడుదలలో, ప్రచారంలో ఎట్లయితే ముందు



ఉన్నదో, రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బిఆర్ఎస్ పార్టీ ముందు ఉంటుందన్నారు. కేసిఆర్ ప్రవేశ పెట్టిన దళిత బంధు, రైతు బంధు, ఉచిత కరెంట్, ఆసరా పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న



ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు.

### కొట్లాటలు, పంచాయితీలు లేకుండా ప్రశాంతంగా ఉండాలి

ఖమ్మం రూరల్ మండలం తెల్దార్దుపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్దారుపల్లి అక్కలు, చెల్లెళ్లు, అన్నలు, తమ్ముళ్ల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన తనపై చూపిన అభిమానానికి



హృదయ పూర్వక నమస్కారాలన్నారు. పది సంవత్సరాల నుండి కేసిఆర్ ప్రభుత్వం ఏ విధంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తుందో మీరే చూస్తున్నారన్నారు. వచ్చే వర్షాకాలం లోపు తెల్దారుపల్లి గ్రామంలో ఒక మట్టి రోడ్డులేకుండా చేస్తానని, ప్రతి గల్లీలో రోడ్డు వేయిస్తానని అన్నారు. నా పాలేరు ప్రజలు కొట్లాటలు, పంచాయితీలు లేకుండా మంచిగా, ప్రశాంతంగా ఉండాలని కోరారు. తన దగ్గరకు ఎవరు వచ్చినా ఏ పార్టీ, కులం అడగనని, ఏం కావాలని అడుగుతానని, ఇవన్నీ గమనించాలన్నారు. మన



ఊరు కాని వారు ఈ రోజు ఏదో చేస్తారని డబ్బు మదంతో, అహంకారంతో వస్తున్నారన్నారు. అందరూ ఆలోచించి తాను ప్రజల కోసం మంచి చేస్తాను అనుకుంటే ఈనెల 30 కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలాధ్యక్షులు బెల్లం వేణు, ఎంపిపి బెల్లం ఉమ, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 70 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



ఖమ్మం రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త

ఖమ్మం రూరల్ మండలం నడిమి తండాకు చెందిన ధారవత్ రంగా, బానోతు రామ్,లక్ష్మణ్, మంగిత్యాతో పాటు 50 కుటుంబాల వారు బిఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నడిమి తండాలో ప్రచారం నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడు పేటకు చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ముత్తయ్య మృతి తీరని లోటు

కామేపల్లి, ప్రభాతవార్త :



తాళ్ళగూడెంలో కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి ముత్తయ్య (50) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ముత్తయ్య మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి నివాళులర్పించారు. వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సర్పంచ్ లకావత్ సునీతమంగిలాల్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, పుచ్చకాయల వీరభద్రం, దమ్మాలపాటి సత్యనారాయణ, లింగాల రాంరెడ్డి జగన్నాథరెడ్డి, జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, నల్లమోతు రామకృష్ణప్రసాద్, పుచ్చకాయల అప్పారావు, నల్లమోతు వెంకట నర్సయ్య, పుచ్చకాయల ప్రభాకర్‌రావు, మద్దినేని నర్సింహారావు, ఏఈ చిప్పలపల్లి వెంకన్న, ఏపూరి పెద్ద మల్లికార్జునరావు, చిన్న మల్లికార్జునరావు, పింజర మడుగు మాజీ సర్పంచ్ లకావత్ మాన్‌సింగ్, నల్లమోతు మురళి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కావాలా...? సంక్షోభ పాలన కావాలో...? తెలుసుకోండి : కందాళ



తిరుమలాయపాలెం, నవంబర్ 9, ప్రభాతవార్త :

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోపలు ప్రచార సమావేశాల్లో మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పాలన కావాలా...? కాంగ్రెస్ పార్టీ లాంటి సంక్షోభ పాలన కావాలో...? ప్రజలు తెలుసుకోవాలని కందాళ పేర్కొన్నారు. ఈ కందాళ మీ ఇంటి మనిషి అని ఏ సమస్య వచ్చినా సమస్యను పరిష్కరించేంతవరకు మీ వెంట ఉంటానని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో మండల పార్టీ అద్యక్షులు భాషబోయిన వీరన్న, సర్పంచులు దేవరం దేవేందర్‌రెడ్డి, ఆర్మీ రవి, సర్పంచ్ బానోతు రమేష్, ఏనుగుంట తండా గ్రామ కార్యదర్శి బానోతు రవి పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖైదీలకు క్షయవ్యాధిపై అవగాహన

మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా సబ్‌జైల్‌లో ఖైదిలకు క్షయవ్యాదిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జైలర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖైదీలకు హెచ్ఐవి, ఎయిడ్స్, హెపటైటిస్, ఆరోగ్య సమస్యలపై ఉచిత వ్యాది నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాది లక్షణాలైన రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువుతగ్గడం వంటి లక్షణాలను తెలియజేస్తూ చికిత్స విధానం ఎన్‌జెఈపి అందిస్తున్న సేవలను గురించి వివరించడం జరిగిందన్నారు. ఇతర ఆరోగ్య సమస్యలైన హెచ్ఐవి, సంక్రమిత, అసంక్రమిత వ్యాదుల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఖైదిలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫిసర్ కృష్ణఅర్జున్, సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిఎంవో రవీందర్‌రావు, హెచ్.ఈ రాజు, రమేష్, కోఆర్డినేటర్ రమేష్, నీలిమ, స్వేత, అశోక్, రమేష్, శ్రీధర్, రామకృష్ణ, సబ్‌జైల్ సిబ్బంది పాల్గొన్నారు.




## యాసంగిలో వరిసాగు రకాలను ఎంపిక చేసుకోండి



నేలకొండపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:

యాసంగిలో వరి సాగుకు అనువైన రకాలను రైతులు ఎంపిక చేసుకోవాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే రకాలను సాగు చేయాలని ఆయన చెప్పారు. శుక్రవారం మండ్రాజుపల్లి గ్రామం లోని రైతువేదిక నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో యాసంగిలో పంటల ప్రణాళిక విషయమై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ యాసంగిలో వరి పంట రకాలు, కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం పద్ధతులు, అపరాల పంటలైన పెసర, మినుము రకాల గురించి ఆయన వివరించి చెప్పారు. అంతేకాక, విత్తనశుద్ధి, నారుమడి పెంచే విధానం, నారులో ఎరువుల యాజమాన్యం పద్ధతులు, కాలిబాటలు, సుడిదోమ యాజమాన్యం, మోగి పురుగు, మెడవిరుపు తెగులు యాజమాన్యం పద్ధతులు గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి డి.అరుణకుమారి, ఏఇవో బి.అవినాష్, రైతులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



నేలకొండపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:

ఈ నెల 11వ తేదీ ఉదయం 11గంటలకు కూసుమంచి లోని బిఎన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్ నందు పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవ, కురుమల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు, డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ వెల్లడించారు. శుక్రవారం గొర్రెల పెంపకందారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేకల మల్లిబాబుయాదవ్ మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనంలో యాదవ,కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## సిసిఐ కొనుగోళ్ళకు మూడు రోజులు సెలవులు

నేలకొండపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త:

ఈ నెల 11,12,13వ తేదీలు వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ పరిదిలోని ముదిగొండ మండలం లోని సువర్ణాపురంలో గల ఉషశ్రీ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రం మూసివేసి ఉంటుందని నేలకొండపల్లి ఏఎంసి ప్రత్యేకశ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీన రెండవ శనివారం, 12వ తేదీన ఆదివారం, 13వ తేదీన దీపావళి పండుగ కావడంతో మూడు రోజుల పాటు సిసిఐ కొనుగోలు కేంద్రంకు సెలవులు ఇచ్చారని ఆయన చెప్పారు. తిరిగి ఈ నెల 14వ తేదీన సిసిఐ కొనుగోలు కేంద్రం యధావిధిగా పని చేస్తుందని ఆయన రైతులకు తెలిపారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

మరిపెడ, నవంబర్10, ప్రభాతవార్త

డోర్నకల్ శాసనసభ స్థానానికి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయం ముగిసే సరికి 7నామినేషన్‌లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు తెలిపారు. బానోత్ లింగన్న బ్లూఇండియాపార్టీ, గుగులోతు రవీందర్ బహుజన ముక్తిపార్టీ, సోమన్న యుగతులసి పార్టీ, ఇస్లావత్ రవీందర్ దాఖలు చేశారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

- జిల్లాలో 136 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు
- వివరాలు వెల్లడించిన కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, నవంబర్ 10 – ప్రభాతవార్త: జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 136 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. శాసనసభ ఎన్నికలకు శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసినట్లు ఆమె తెలిపారు. ఈ నెల మూడో తేదీ నుంచి 10వ తేదీ వరకు (5వ తేదీ ఆదివారం ప్రభుత్వ సెలవు) జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరణ జరిగినట్లు ఆమె చెప్పారు. పినపాకలో 25 మంది, ఇల్లెందులో 34 మంది, కొత్తగూడెంలో 36 మంది, అశ్వారావుపేటలో 23 మంది, భద్రాచలంలో 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు చెప్పారు. మొత్తం ఐదు నియోజకవర్గాలకు 136 మంది అభ్యర్థులు 211




సెట్లు నామినేషన్లు వేసినట్లు చెప్పారు. ఈ నెల 13వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, తదుపరి అదే రోజు అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన పోలింగ్ జరుగుతుందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఆమె సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసినందున ప్రచార కార్యక్రమాలపై పటిష్ఠ నిఘా కొనసాగించాలని చెప్పారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో నిరంతర పటిష్ఠ నిఘా ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పటిష్ఠ పర్యవేక్షణ ఉండాలని, ఎక్కడైనా ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు తగు చర్యలు చేపట్టాలని ఆయా నోడల్ అధికారులను ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు ఎన్నికల ప్రచారాలను ముమ్మరం చేసే అవకాశం ఉందని, పటిష్ఠ ఎన్నికల నియమావళి అమలులో భాగంగా టీములు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని చెప్పారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే ప్రజలు సీ విజిల్ యాప్‌కు కానీ జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 గంటలు పనిచేసే 1950 కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఫిర్యాదు స్వభావాన్ని ఆయా వ్యక్తులకు సెల్‌ఫోన్స్‌కు సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.



## గులాబీ గూటికి చేరిన 'హస్తం'నేత ఎడవల్లి

- సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

కొత్తగూడెం, నవంబర్ 10 – ప్రభాతవార్త: ఇన్ని రోజులు పార్టీ పటిష్ఠత కోసం, పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తూ కొత్తగూడెం టిక్కెట్ ఆశించిన కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణకు నిరాశే మిగిలింది. చివరికి తనకు టిక్కెట్ ఇవ్వకుండా అధిష్ఠానం పొత్తులో భాగంగా సీపీఐకి సీటు కేటాయించడంతో ఇక తన రాజకీయ భవిష్యత్తు ఇంతటితో ఆగిపోకుండా ఉండాలనే ఉద్దేశంతో హస్తం పార్టీని



వీడారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ సమక్షంలో శుక్రవారం ఎడవల్లి కృష్ణ, ఆయన కుమారుడు నవీన్‌బాబులు పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో మీకు మంచి గౌరవం ఉంటుందని, ఎలాంటి నిరాశ చెందవద్దని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు సూచించారు. ఎమ్మెల్యే వనమా గెలుపు కోసం తనవంతుగా మద్దతు ఇస్తానని ఎడవల్లి కృష్ణ అన్నారు.




హైద్రాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

## సుప్రీం తీర్పు ప్రకారం పెన్షన్లు పెంచాలి

పబ్లిక్‌రంగ సంస్థల విశ్రాంతి ఉద్యోగుల డిమాండ్

అశ్వారావుపేట–ప్రభాతవార్త సుప్రీం తీర్పుని అనుసరించి తెలంగాణా పబ్లిక్‌రంగ సంస్థ విశ్రాంత ఉద్యోగులకు "ఈపీఎఫ్" పెంచాలని ఈసంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు హైద్రాబాద్ పరిశ్రమ్ భవన్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాసబత్తిని. రాజేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనేక తీర్మానాలను ఆమోదించారు. ఇందులో ప్రధానంగా ఎస్‌ఎల్‌పి నెంబర్లు: 9658-8659/2019 లో 04.11.2022 తేదీన న్యాయస్థానం (ఇపిఎఫ్ఓ వర్సెస్ సునీల్‌కుమార్ కేసులో) ఇచ్చిన తీర్పు ప్రకారం పై డిమాండ్ నెరవేర్చాలని అన్నారు. ఈవిషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మొండివైఖరి., అలానే ఉద్యోగ భవిష్యనిధి నిర్లిప్తత వంటి అంశాలు గొడ్డలిపెట్టుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. భారత రాష్ట్రపతి–ప్రధాని–కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖలకు ఈ తీర్పు ప్రతిని సమర్పించి.,ఒక విజ్ఞాపన పత్రం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. అంతేకాకుండా విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యభీమా సదుపాయాన్ని అందించేందుకు ముఖ్యమంత్రికి విన్నవిస్తామన్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పబ్లిక్‌రంగ సంస్థ ఉద్యోగులకూ పెన్షన్లు సమకూరే ద్వారా తాము దశలవారీ ఉద్యమాన్ని చేయాలని ఈ సమావేశంలో ఎజెండాగా పెట్టుకున్నారు. సంఘ ప్రతినిధులు రామారి. సుధీర్‌బాబు, వి.జనార్దన్, నాగరాజు, వెంకటరెడ్డి, ఇందర్‌కుమార్, జెవిఎల్. నరసింహారావు, ఎండి.మజీద్, చంద్రశేఖర్, పరమేశ్వర్, అనురాధ, ముత్యాలు పాల్గొన్నారు.

## ఎన్నికల అబ్జర్వర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 10 – ప్రభాతవార్త: జిల్లాలోని అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియమించిన గణేష్ శుక్రవారం జిల్లాకు చేరుకున్నారు. సింగరేణి విశ్రాంతి భవనానికి చేరుకున్న ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో



చేపడుతున్న కార్యకలాపాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వివరించారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- తక్షణమే కొనుగోళ్ళు చేపట్టాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, నవంబర్ 10, ప్రభాతవార్త : ఖరీఫ్ ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో ధాన్యం కొనుగోలు పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 563620 మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా ఉన్నట్లు దిగుబడి అంచనాల మేరకు కొనుగోళ్ళకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 236ధాన్య సేకరణ కేంద్రాలు ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. నీడకు టెంట్, టార్పాలిన్, మేతమ పరీక్ష తూకం యంత్రాలు ప్రతి కేంద్రంలో సమకూర్చాలని అన్నారు. రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అన్ లోడింగ్‌కి స్థల లభ్యత ఉండేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర బాధ్యులకు సి విజిల్ ఓటర్




హెల్ప్‌లైన్ యాప్ లపై శిక్షణ ఇచ్చినట్లు రైతులకు ఓటుపై అవగాహన కల్పించి చైతన్యం తేవాలన్నారు. 2023-24 మార్కెటింగ్ సీజన్లక భారత పత్తి సంస్థ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటికీ 1500మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, డీఆర్‌వో విద్యాచందన, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, .జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా రవాణాధికారి కిషన్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ఎంఎస్ కార్డులు రెన్యూవల్ చేసుకోవాలి

-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10 : ఈ నెల 30లోపు మాజీ సింగరేణి ఉద్యోగులు సీపీఆర్ఎంఎస్ కార్డులు రెన్యూవల్ చేసుకోవాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి యేటా డిసెంబర్ 31 తేదీలోపు కార్డుల కాలపరిమితి పూర్తవుతుందని ఈ సంవత్సరం ఈ నెల 30 తేదీలోపు గడువు ముగియనుందని అన్నారు. ఇప్పటి వరకు సీపీఆర్ఎంఎస్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరు ఖచ్చితంగా రెన్యూవల్ చేసుకోవాలని సింగరేణి సంస్థ యాజమన్యం కల్పించిన అవకాశాలు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



## మణుగూరులో పర్యటించిన జనరల్ అబ్జర్వర్ ఎస్. హరికిషోర్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 10 : పినపాక నియోజక వర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మణుగూరులో జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ పర్యటించారు. ఆయన శుక్రవారం పర్యటనలో భాగంగా మణుగూరు తహసీల్దార్ కార్యాలయానికి రావడంతో పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

